ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకటితము సంఖ్య. ౧౯.

శ్రీరస్తు.

మన్నారుదాసవిలాసనాటకము.

(ప్రాకృతనాటకమనంబడు)

యక్షగానము.

రంగాజమ్మకృతము



(పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము.)

చెన్నపురము.

బ్రిటిష్ మాడెల్ ముద్రాక్షరశాలలో ముద్రింపఁబడి

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ

ప్రకటింపఁబడియెను.

౧౯౨౨.

వెల, రూ. ౦౧౨౦.

మన్నారుదాసవిలాసనాటకము.

—: పీఠిక :—

ఈనాటకమును రంగాజమ్మ యనుస్త్రీ రచియించెను. ఇందుఁ గథానాయకుఁడు తంజాపురీనాయకుఁడగు విజయరాఘవనాయకుఁడు. ఈయన విజయవిలాసాదికృతిపతి కర్తయు, వాల్మీకిచరిత్రాదికృతికర్తయు నైన రఘునాథనాయకుని కొమారుఁడు. మన్నారుకోవెలలో వేంచేసియున్న శ్రీరాజగోపాలస్వామి రఘునాథనాయకుని యిష్టదైవము. ఈదేవునకు మన్నారుస్వామి యను పేరుగూడఁ గలదు. మన్నారుస్వామి ప్రసాదముచేఁ బుట్టుటవలన నీతనికి మన్నారుదాసుఁ డనుబిరుదము కలిగెను. ఈయనయే తంజాపురరాజ్యము నేలిన యాంధ్రరాజులలోఁ గడపటివాఁ డని చెప్పవచ్చును. ఈతఁడు మధురాపురరాజగు చొక్కనాథనాయకునితో యుద్ధముచేసి క్రీ. 1674 సంవత్సరప్రాంతమందు నిహతుఁడయ్యెను. మఱి రెండేండ్లకు శివాజీ తమ్ముఁడైన ఎకోజీ (వెంకాజీ) యీదేశము నాక్రమించి దక్షిణదేశమందు మహారాష్ట్రరాజ్యమును స్థాపించెను. విజయరాఘవనాయకుఁడు క్రీ. 1633 సంవత్సరమందుఁ బట్టాభిషిక్తుఁడైనట్లును జనిపోవునప్పటికి 80 సంవత్సరములవయసుగలవాఁడైనట్లును గ్రంథాంతరములవలనఁ దెలియుచున్నది. ఈనాటకము క్రీ. 1660 ప్రాంతమందుఁ బుట్టియుండెనేమో.

రంగాజమ్మ మన్నారుదాసవిలాసము, ఉషాపరిణయము నను రెండు ప్రబంధములు కూడ రచించెను. ఆకాలమందుఁ దంజాపురాస్థానకవులలోఁ బెక్కండ్రు స్త్రీలుగూడ నుండిరి. చంపకవల్లి, కస్తూరి, అంబుజవల్లి, శశిరేఖ, మోహనమూర్తి, కృష్ణాజి, అలమేలు, సీత, మదనరేఖ, మొదలగు పేళ్ళు గ్రంథాంతరములందుఁ గాన్పించుచున్నవి. వీరందఱు నాయారాజుల యుంపుడుకత్తెలై యుండురని యూహింపఁదగి యున్నది.

రఘునాథనాయకుఁడు విద్వత్కవి. పెక్కుగ్రంథములు రచించెను. విజయరాఘవనాయకుఁడు కూడ రఘునాథాభ్యుదయాది గ్రంథములు కొన్ని రచియించినట్లును, విద్యావినోది యైనట్లును గనుపట్టుచున్నది.

ఆకాలమందు యక్షగాననాటకము లనేకములు పుట్టినవి. సర్ఫోజీసరస్వతీమహాలులో "ప్రాకృత తెలుగులిపి నాటకాలు" అను శీర్షికక్రింద 247 గ్రంథము లుదాహరింపఁబడినవి. వీనిలోఁ బెక్కులు తెనుఁగు నాటకములే. విజయరాఘవకృత రఘునాథాభ్యుదయము, కామరుసు వేంకటపతి సోమయాజి రచిత విజయరాఘవచంద్రికావిహారము, కోనేటి దీక్షితవిరచిత విజయరాఘవకల్యాణము మొదలగు తెనుఁగు నాటకములును, యజ్ఞనారాయణదీక్షితోక్త రఘునాథవిలాసాది సంస్కృతనాటకములును గలవు.

సంస్కృతనాటకములఁ బోలిన పద్యగద్యాత్మకాంధ్రనాటకము లిటీవల వెలసినవి, గాని, పూర్వము తెలుగునాటకము లన్నియు యక్షగాన రూపములుగా నేయున్నవి. ఈదేశమందుఁ బూర్వకాలమునఁ బ్రదర్శింపఁబడుచుండిన పారిజాతాపహరణనాటకము, ప్రహ్లాదనాటకము మొదలైన వీథినాటకము లిట్టివే. తంజావూరినాటకములు గూడ నీరీతివే. రాజభవనమందు నాట్యరంగ మొకటి యుండినట్లును సందీనాటకములప్పుడప్పుడు ప్రదర్శింపఁబడుచుండినట్లును గనఁబడుచున్నది. రఘునాథాభ్యుదయనాటకము రఘునాథనాయకుని యెదుట నాడఁబడినదఁట.

ఈనాటకములకవిత్వము ద్విపదలు, దరువులు, వచనములు నను మూఁడువిధములుగా నుండును. వీనిశైలి ప్రబంధశైలికంటెఁ దేలిక. వీనియందు దేశీయవేషభాషలు నాచారవ్యవహారములును సందర్భోచితముగా వర్ణింపఁబడినవి. హాస్యరస మొక్కటి విశేషము.

ఈనాటకమునందు లక్షణవిరుద్ధములగు ప్రయోగములు కొన్ని గలవు. అవి తఱచుగా హాస్యరసప్రధానము లగువచనభాగములందే యున్నవి. ఇది ప్రౌఢకావ్యములలో నెన్నఁదగినది కాకపోయినను దేశచరిత్రపరిశోధనకును భాషాచరిత్రపరిశోధనకు నుపయోగించును గావునను స్త్రీకవిత్వ మగుటచేతను బండితాదరము నొందకపోదని నమ్ముచున్నారము.

జ. రామయ్య.

మన్నారుదాసవిలాస నాటకము.

యక్షగానము.

సీ. హేమాబ్జనాయికాహృదయాంబుజాతభృంగ దుర్వారదివిజగర్వభంగ
దీనజనావనదీక్షాప్రదాత నారసమానమునిపారిజాత
శ్రీమునిగణసేవితాంఘ్రియుగళ యదువంశపాథోధితారాహిమకిరణ
గాంధినీనందనగోపాంగనావిహారీ సజ్జనానందపదసనుతపాద
కంసనృపవైరి కాళియగర్వహారి, ముష్టికచాణూరవిదళనమునిశిరోధి
కనకవసనవాస కమనీయకనకవాస, బాల వినుతింతు రాజగోపాల నిన్ను.

కైవారము: —శ్రీమదనగోపాల. దేవదాహృదయారవిందపుండరీకదళసంత తా
స్వాదనమిళింద బృందావనసంచారోహసంఘ్యమాన సౌందర్యగాంభీర్యాదిగుణ
జృంభిత నిష్ఠురముష్టికచాణూరాదిమల్లప్రహారవిక్రమ నృశంసకంసాసుర
దురాసదశాసన నిరాసన నిరాసక మోఘీకృత మేఘవాహనవిగ్రహ
అమోఘీకృతవిజయరాఘవానుగ్రహ రంగనాయకులవాల రాజగోపాల
పరాకునవ్వలు.

వా. అని మఱియు నేమని కొనియాడుచున్నారు.

ద్వి. శ్రీరాజమన్నారు సిరులకాధారు, నారీమనోహారు నవనీతచోరు
వేదోద్ధరణమున వెలసినవాని, మేదినీధరము మోచి మెఱసినవాని
అల హిరణ్యాక్షుని నుక్కణఁచినవానిఁ, జెలఁగి ప్రహ్లాదు రక్షించినవానిఁ
గుఱుతల మొక్కడుగునఁ గొలిచినవాని, క్షితిపతులంతలఁ జెండాడువానిఁ
గడలిపై సేతువు గట్టినవాని, హలిఁ బ్రలంబాదుల భంజించువానిఁ
బుధమిఁ బ్రబుద్ధుఁడై పొలుపొందువానిఁ, గడిమి మ్లేచ్ఛబలంబు ఖండించువాని
రహి ననంతావతారము లొందువాని, మహిలోన నసురులఁ బట్టి మర్దించువానిఁ
బదియూరు వేపురపడఁతులఁ దెచ్చి, మునుపున వరియించి మురువొందువాని
వైదర్భి మొదలైనవనితలలోన, నాదరం బమరఁ జెంగమ నేలువాని
విజయసారథి యనువిఖ్యాతివాని, విజయరాఘవపేట వెలసినవానిఁ
దాత్పర్యమున మదిఁ దలఁచి ప్రార్థించి, తత్పట్టమహిషియై తనరినదేవి
సుజనకల్పకవల్లి సుదతీమతల్లి, జగఁ గన్నతల్లి హేమాంబుజవల్లి
సన్నుతిచేసి విష్వక్సేనుఁ గొల్చి, పన్నిద్దఱాళ్వార్లఁ బ్రస్తుతిచేసి

ప్రాచేతసపరాశరవ్యాసముఖ్యు, లౌదిరంతనకవీంద్రాదులఁ బొగడి
పరమతంబు లడంచి పరఁగు కుమారి, తిరుమలతాతార్య దేశికుఁ దలఁచి
రామానుజాచార్యు రహిఁ సన్నుతించి, ధీమంతు వేదాంతదేశికు నెంచి
మఘవసమానుఁడై మహిఁ గీర్తిఁగాంచు, రఘునాథ మేదినీరమణు సేవించి
ధరణివర్ధిల్లు శతక్రతుయాజి, పరమ చతుర్వేది పరతత్త్వవేది
నిరుపమానైకపత్నీవ్రతగరిమ, హరువొందు శ్రీనివాసార్యు సేవించి
యాధునికకవుల నాదరింపుచును, సాధునికరములు సన్నుతిసేయ
నతులితభావరసాలంకృతులను, గృతిఁ బూనుదును జనుత్కృతి మీఱఁ జగతి.

వా. అని తనవిశిష్టాభీష్టదేవతలను సేవించి పరతత్త్వనిరతులైనపరమభాగవతుల సంభావించి సత్కవుల నభినందించి దుష్కవుల వినిందించి యుపాపరిణయ మన్నారుదాసవిలాసప్రముఖప్రబంధనిబంధనచాతుర్యధుర్యయై హెచ్చుగా నచ్యుతవిజయరాఘవ సార్వభౌమధర్మపత్నియై రంగు మీఱు రంగాజమ్మ శృంగారకరుణహాస్యశాంతాదిరసంబులు పొదల మృదులమధురోచిత వచనరచనల నందంబుగా నందర్భింప వన్నెమీఱు మన్నారుదాసనామక నాటకరాజంబునకుఁ గథాసంవిధానం బెటులనలెను.

ద్వి. శ్రీరమ్యసహ్యజాసింధుతీరమున, నారికేళరసాలనారంగసాల
తాలతమాలహింతాలతక్కోల, బాలరసాలచంపకవకుళాది
తరుపరంపరల నెంతయుఁ గనుపట్టి, నురుచిరం బైనట్టి చోళదేశమున
నమరావతీపురి నతిశయింపుచును, నమరుతంజానగరాధిరాజ్యంబు
అవనికిఁ జక్రవాలాద్రియనంగ, నవు కౌర విలసిల్లు నావీటికోట
అయద్రిశిఖరంబులౌనివియనఁగ, నేయెడఁ గొమ్మలు హెచ్చుగ వెలయుఁ
గులశైలములమించు కొత్తళంబులును, నలరు నుత్తుంగము లౌనలంగములు
హరిచక్రరూపంబు లౌపిరంగులును, సురగిరి మించు భాసురగోపురములఁ
గన్నులపండువు గావించు నచట, నున్నతోన్నతములై యొప్పుసౌధములు
నతతంబుఁ జరియించు సరిసిజాప్తునకుఁ, బ్రతిలేని చలువచప్పరము లై మించు
మహీధరంబుల మించుమత్తేభములును, నహివైరిగతి మించుహయపరంపరలు
నడయాడు కొండలనఁదగు రథములు, వడిసింగముల నైన వారింపభటులుఁ
బరమేష్ఠి కినమైన బ్రాహ్మణోత్తములుఁ, బరశురాముని గెల్చుపార్థివాగ్రణులు
ధనదుని మించంగఁ దగు వర్తకులును, ఘనవిప్రశుశ్రూష గనుపాదజులును
వలరాజు నెలయించు వారకాంతలును, గలిగి యానగరము గనుపట్టు నెపుడు.

వా. అన్నగరంబునకుఁ దెలిగంటిదొర తెలుంగున నిరుపమానసంపదల సొంపొంది విజయవిక్రమవితరణాదిగణనీయగుణసాంద్రుం డగు విజయరాఘవచంద్రుండు చంద్రవదనలు గొలువ నొకానొకచంద్రశాలాంతరాళంబునఁ జెలువుమీఱఁ గొలువుకు వచ్చునంట యెటువలెను.

దరువు-సౌరాష్ట్రరాగము-ఆదితాళము.

నలరాజురీతిఁ గల్వలరాజు భాతి,నలజయంతుచందమున నలునిచందమున[చ్చె

నెలఁదులుగొలువంగావిజయరాఘవేంద్రుండు,గొలువుసింగారమైకొలువుకువ

వా. ఇవ్విధంబున విజయించిన విజయరాఘవభోజుండు రాజసంబున రాజరాజసభాతులిత విలాసంబగు రాజగోపాలవిలాసంబు సేరి యందు యత్నంబునం బఱచిన నూత్నరత్నకంబళంబులపైఁ దద్దయు నొద్దిక యగు రతనంపుగద్దియ యందుఁ దీరుగాఁ బేరోలగం బయి కూర్చుండెనంట యెటువలెను*

వా. ఇవ్విధంబునఁ బేరోలగంబయి తనచెంగటం జెలంగు మెఱుంగుఁబోణులఁ గనుంగొని డెందంబున నరుణారవిందేందిరాహృదయానంద సంధాతయగు నందనందను చరణారవిందసందర్శనవందనాభిలాషంబు గందళింపఁ గించిద్వివక్షునై నసుఱంబున నున్నవారిజాక్షుల వీక్షించుచున్న సమయంబున విన్నవించ నన్నగరి యన్నగార్లు వచ్చిరంట యెటువలెను.

దరువు-సామంతరాగము-ఆదితాళము.

నిడుదకుళ్లాయలునిండుచోగలుఁ బూని,నడినన్నయన్నగార్లుసముఖానకువచ్చిరి.

వా. ఈరీతిం జేరవచ్చిన యన్నగారు లన్నరనాథునకు మ్రొక్కి యేమని విన్నవించుచున్నారు.

అన్నగళమాట:-శామి పరాక్కు. కేళక్క మన్నారుకోవిల్లె యిరుందుం పంగునిత్తిరునాళుక్కు తెంగాయవాంగ, శెంగోలు పారుపత్యగారనుం, అంజినహె నిర్వాహత్తునంబిమారుం, తలత్తారుం, జియ్యాళుం, యేకాంగియళుం వైరావియళుం, కొత్తియళుం, శ్రీపాదం తాంగియళుం, తిరువాభరణక్కణక్కప్పిళ్లెయళుం,రాగభోగత్తారుం గూడి,ఆనెమేలె, శ్రీముఖ † వెళిందళప్పణ్ణిక్కొండు వందు శముగత్తిలె అరిక్కవణ్ణచ్చొల్లి ఆశారవాశిల్లె కాత్తిరుక్కురార్ గళ్ శామి శిత్తం.

వా. అనిన విని యవనివల్లభుం డుల్లంబు పల్లవింపఁ జేరుకొనియున్న నూరిపుటంపు తలగడ దిం డొకదండకుఁ జేర్చి యభిముఖాసీనుండై పులకాంకురస్మేర

* ఇక్కడఁ గొంతలేదు. † వెళిందరుళప్పణ్ణిక్కొంను—అనియుండును.

ముఖారవిందుం డై నామనోరథంబున కనుసారిగా నెయ్యంబున నయ్యె దయసేసెఁగా యని యూదిక్కునకు మ్రొక్కి యేమనుచున్నాఁడు.

నాయనివారిమాట:-రారోయి కంచుకులార వాని గక్కున రప్పించరోయి.

వా.అనిన విని యాకంచుకు లటుచేరి వారిని బిలిచే క్రమ మెటువలెను.

కటికివార్లమాట—వోహోయి నంబిమారుం శఠత్తారుం జియ్యాళుం కొత్తి యళుం కణక్కప్పిళ్లయళుం రాగబోగత్తారుం వెళ్లారుం సముగత్తుక్కు వారుంగో.

వా.అని పిలువంగా నంబులు వచ్చేక్రమ మెటువలెను.

ద. మణిముకురంబులు మెఱుంగుకుండలములు మేలుకుళ్లాయిలు బురుసాకబా యలు, వరిగదుప్పటులు, ధరియించి నంబులు స్థళమువారును దాము ధర ణీశుకొలువుకు వరుసగా వచ్చిరి.

వా.ఇవ్విధంబున వచ్చిన యర్చకులు, అచ్యుతవిజయరాఘవసార్వభౌముని నాశీ ర్వచనగోచరుం జేసిరంట యెటువలెను.

నంబులు ఆశీర్వాదం చేసేది:-మంగళాని భవంతు మన్నారుదాస హేమాబ్జ నాయికారాజగోపాలస్వామి పరిపూర్ణకృపాభివృద్ధి రస్తు. తథాస్తు.

వా.అనిన విని యవనీంద్రచంద్రుఁడు శ్రీముఖంబున కభిముఖముగా నెదురుకొని సంతుష్టహృదయుం డై సాష్టాంగదండప్రణామంబు లాచరించి భక్తిచే నుత్త మాంగంబున శ్రీముఖంబు ధరించి నంబులొసంగు నిఖిలపురుషార్థసాధనంబు లగు తీర్థప్రసాదంబులు స్వీకరించి యాస్వామి శ్రీముఖంబు చేరువనున్న రాయసముతోయజముఖచేతికియ్యంగా వారు చదివి రంట యెటువలెను.

శ్రీముఖము. ఏతత్సురాసురాధీశమాళి రత్నప్రభారుణం శ్రీమద్ద్వారవతీనాథ శాసనం శాశ్వతం పదం శ్రీమదనంతకోటి బ్రహ్మాండ నిగ్రహానుగ్రహంబుల కుఁ బరిగ్రహించిన మునిసంఘంబుతో వేదండవరదుని నగరిదళవాయి యగు విష్వక్సేనులు సకలకల్యాణగుణసంపన్నుం డై మాయావాది మదవిభేదకళా ధురీణుం డై షోడశమహాదానదీక్షావిచక్షణుం డై మన్నారుదాసనామాంకిత విశాలవక్షుం డై శ్రీరాజగోపాలస్వామి ప్రియపుత్రుం డైన హెచ్చు. అచ్యుత విజయరాఘవభూపాలునకు వ్రాయించి పంచిన మంగళాశాసనంబు. శుభ కృత్సంవత్సర ఫాల్గునబహుళపంచమీగురువాసరంబున స్వాతీనక్షత్రంబున బ్రహ్మతిరునాళ్లకు ధ్వజారోహణం బై యందుకు పదునెనిమిదిదినంబున

శోభిల్లిన నక్షత్రంబుల గుహోత్సవంబు సదా గృహంగా వసించి గగన బూములంగళా శాలనంబు నిన్నతి శాస్త్రముల సఫల పతులం గిరిదానిలోల్ సుఖ దివ్యారంబులగు నిశ్శ్రీ ద్వారకానగరంబునకు నాగి వచ్చి హరిత్రాసఙ్రాజత్తిన కల్పితానల్పకల్పక కాంతారసంఘసగృహాంగణంబుల హెచ్చెంచిన కాంచనపంచానన పీఠంబున విడయుంచి యుండేది మంగళాగానం.

వా అవసరంబున, కోనేటికోయిలలు లెక్కలు వినిపించినట్టి విధంబెట్లనెను.

మూణెయుక్కాలె మూవాయిరముక్కాణి, మూణేయుక్కాలె మూణు మాముక్కాణి, అరెరెండుమాకాణి అరెరెండుమాకాణి, శ్వామి పరాకు, లక్షత్తిం బెదునాయిరం పొన్నుక్కు, తిరువిళయాట్టు గ్రామంగళానక్కురిధు అధిగ్రామంగళానొంవ్వొంధు, ఉళ్కుడియల్, పూమలైయిన్నాలు, మడప్పురం పదిరెండు, కచ్చనత్తిలె మూణుమహాణం సహక్కుధు, యిదుక్కుమన్నంగాలుతె మూణుందుక్కుల నెల్లుం, ముప్పదునాయిరంపొన్నుమ్మం, గుస్తహిపట్ట యెళధ కొండాళ ॥ ౧ ॥

మరొకకరణం చెప్పేది:—స్వామి పరాక్కు, అందప్పడిక్కి నెల్లుం అళ వానల్ పొన్నుం శెలిగ్గానల్ మరియు గారణ కోవిలప్పత్తిరం నడప్పివియ్యా మల్ అల్లాం బాక్కుకోస్తరోమున్న నెల్లెల్లాం పరంబోశాచ్చార, కోవిళుక్కు శిరిప్పుకట్టళయు, అరమనె యిలె దినమొన్నుకు అంబెదుపొన్నుకు, దుక్కురా ప్పొలెయాచ్చిధు ॥ ౨ ॥

శ్వామి పరాక్కు, యిదుతవిర, పుష్పనసత్తిలె లక్షత్తునంబెదునాయిరం యిలెప్పెసురం, అంబెదునాయిరక్కలక్కొట్టకాణుం, అధఙ్గాం కరతోరయిలె శెందు పొరధు, గ్రయక్కారం గయిలె కడగ గట్టా తిరువెళక్కు యెణ్ణైకొత్రా ప్పొలె యాచ్చి, ఉత్తరపాకుపళ్యాగం, అంగుం ఇంగుం వోడిక్కొండు అరి యిరధివాళియ పొన్నుం పరామరిక్కుగు ధల్లె ॥ ౩ ॥

మరొకండు:—శ్వామి అడిగెయ గోవిన్నప్పం కేట్టరుళ, నంబిమారు యెల్లాం కోళంబుప్పాలుం, తిరువిళాం సాహస్రధివాళియు, వారువరాహలుం, పొన్నుం, అరిక్కె యిత్రవాళిల్లె, యిదుత్తవిర, అరమనెయిల్ కరక్కట్టు కాట్టుక్కు, మువ్వాయిరం పొన్నుం, మొదల్కడగ మువ్వాయిరముం కుడుత్తిసుక్కురదు, అదువుం అరువుప్పొణ్ణె అంగప్పణముం తండయిల్లె, స్వామిశ్శిత్తం ॥ ౪ ॥

అతికాటిమాట—స్వామి వీరు యిప్పుడు విన్నపంచేశినందులో వొంటిగూళ నామీరంగ మోపాడిఅయితె పొళగూళకు పదిగూళ లిచ్చెను.

వా.సి

మణియుగాండ్రుచెప్పేమాట—సామి అరసునెయూ ఇట్ల కొండెక్కెల్లాం, అడియే నికుక్కరేనే, కణక్కు వెళంగియెమ్మిలే కొణుంద్ద ఢెల్లాం కుడిక్కిర్రేణ్.

నాయంకుచెప్పేమాట—అవురా మీరంగలెల్లా యెరంగమా, మేము ఫాల్గునోత్సవానకు వస్తున్నామె అంతాపరామర్శించుకునేము.

వా. తిరసంవత్సరంబ ముహం బంకురింప నఫల్గుణఫాల్గునోత్సవాంభు లగునంబులఁ దాంబూలజాంబూనదంబులం బహూకరించి పంచెనఁట యెటువలెను.

వా. ఆసమయంబున నాను దేశపుర మహోత్సవయాత్రాముహూర్తవిధానతజ్ఞులు ప్రశ్నఫలగణితభాగవిభాగాభిజ్ఞులు దైవజ్ఞులాసార్వజ్ఞనిధి సమ్ముఖమ్మునకు వచ్చిరఁట యెటువలెను.

ద. పట్టునర్థనములు పెట్టి పంచాంగములు పట్టి, పట్టభద్రుని జేర వచ్చిరి దైవజ్ఞులు.

వా. శుభవిధానఁ జేరవచ్చిన సిద్ధాంతవేదులం జూచి యద్ధారుణిపతి యేమనుచున్నాఁడు.

నాయంకు అనేమాట-రారయ్య మాహూర్తికులార, పెరుమాళ్లకు బ్రహ్మోత్సవ నాళ్లగద, సేవించి రావలెను, ముహూర్తం నిర్ణయించరయ్యా.

వా. అని భూనాయకుండానతిచ్చిన గణితజ్ఞులకు లగ్ననిర్ణయంబునకుగా విచ్చనగా బహువచ్చలు నడచెనఁట యెటువలెను.

భైరవజోస్యులు-- మంచనభట్లుగారు పంచాంగం విప్పుడా ॥ ౧ ॥

మంచనభట్టు — భైరవజోస్యులు నేని మాటలె ఆడుదువు. చక్కంగా అశ్విని భరణి కృత్తికలు గురుతెరుంగవు నీకు పంచాంగం విప్పేదిన్నా నీ భవిష్తి ॥ ౨ ॥

భైరవజోస్యులు—మంచనభట్లుగారికి మూలానక్షత్రమో మాటాడకమును పె మూలం రేగుచున్నది ॥ ౩ ॥

మంచన—వోరి భైరవజోశ్శిగా తిథివారనక్షత్రయోగకరణాలలో వొకటి గురుతెరుంగవె పంచాంగ మనంగా యేందిరా ॥ ౪ ॥

భైరవజోస్యులు—మంచనకు ముక్కుమీదనె వుండును కోపం, సూర్యసిద్ధాంతం యెరింగినవాని కొడకవు, మొన్నటి అమావాస్యనాడు ముప్పాతికావరక గ్రహణమనిన్ని ఆగ్నేయస్పర్శ అనిన్ని దబ్బరలే వ్రాస్తివే. మేము ఆర్యభట వాక్యసంహితాల గ్రహస్ఫుటం చేశి గ్రహణము లేదంటిమే ॥ ౫ ॥

మంచన—నీవు పోచనసోమయాదులవారింట మొగవాండు బుట్టునని ప్రశ్న చెప్పి యేకాక్షరప్రయోగం చేయించుక వస్తివె ॥ ౬ ॥

భైరవ—నీవు బుధ్యాఁధానికొడుకు బచ్చిగాండు పరహారోయేంట పల్లకి యెక్కు-
నని జాతకం వ్రాస్తివి, యిదిగో బిచ్చ మెత్తుక తిరుగుచున్నాండె. ౭.

మంచన - నే ఫలభాగం వ్రాశిన దిక్కున పదివేలమంది పల్లకి పరస్తులైనవారు
నీకేమి తెలుసు పోరా.

మధ్యస్థి—వోయి చాలించరోయి మీజగడాలు. నగరివారు ముహూర్తం నిర్ణ
యించమంటె యేమాగాథాలాడుచున్నారు.

వా. అనిన విని వారు సంవాదము చాలించి లగ్ననిర్ణయము చేసిరంట యెటు
వలెను:—మేషం, వృషభం, మిథునం, కటకం, సింహం, కన్య, కన్యకు నాల్గు
వీక్షణ శుభవీక్షణాలు కలిగినప్పటికిన్ని తులాలగ్నము చరలగ్నము గనక,
యాత్రకు సుప్రశస్తము, లగ్నాధిపతి శుక్రుండు సప్తమమందున్ను కేంద్రించి
లగ్నము పూర్ణముగా చూస్తున్నాండు. స్వనాల్గువీక్షణశుభవీక్షణాలు కలిగి
యున్నది గనక భాగ్యస్థానానమందు బృహస్పతి చూస్తున్నాండు గనక,
"యోయో భావస్వామిదృష్టో యుతోవా, సౌమ్యైర్వాస్య స్తస్య భావస్యవృ
ద్ధిః, కళ్యాణసిద్ధిః పురగాగముశ్చ" అన్నాండు గనక తులాలగ్నము
విజయయాత్రకు సుప్రశస్తము, స్వామిచిత్తము.

వా. అన విని యంతరంగంబున సంతోషంబంది మెచ్చుగా నచ్యుతవిజయరాఘవ
క్షితితలాధ్యక్షుం డక్షణంబ దక్షిణద్వారంకానగరంబునకు నచ్చునంట యెటు
వలెను.

దరువు - కేదారగౌళరాగము - ఆదితాళము.

మన్నారుదాసుండు మగువలు గొలువంగా, మన్నారు కోవిలకు మక్కువతో నచ్చె.

వా. ఇవ్విధంబున నచ్చిన యచ్యుతవిజయరాఘవుం డచ్చెరువందినచ్చెలులుం
దాను ముచ్చట దీర నచ్చట దివ్యప్రాకారగోపురాకార నారకాసారవ్యతరది
వ్యారామ సీమంబు లవలోకించి వచ్చిరంట యెటువలెను.

సీ. విజయరాఘవమహీవిభుండు దాఁగట్టించు గోపురంబులు మించు గోపురములు
చక్రవాళాద్రితో సరిసేయఁ దగుకోట యారసాతలమంటు నగడితలును
దివమాళిగలచెంతఁ దీరైనవీథులు మేరుమందరముల మీఱు తేర్లు
కృష్ణతీర్థంబు హరిద్రానదియు క్షీరసాగరముఖములౌ సకలతీర్థ [లు
ములును జంపకవనశతంబులునుమఱియు, మన్ననారులు వేంచేయుమంటపము
కరితురంగమరథయోధవరగణంబు, పరఁగఁ గన్గొనెఁ గన్నులపండువుగను.

వా. ఇవ్విధంబున నవ్విజయరాఘవేంద్రుండు నగరవైభవంబులు విలోకింపుచుఁ

గాంతిలుఁ దాను నంతఃపురప్రవేశంబు నటించిన యనంతరకథాసంవిధానం బెటువలెను.

దరువు - బాబిరాగము - రూపకతాళము.

అవసరంబులవారు నరుణాబ్జదేవికి । నవసరంబులు దెల్ప నతివేగమున వచ్చిరి.

వా. వచ్చి యాసుమసాయకజనకసమయసూచకులు మన్నారుదాసధీమనితో నే మని విన్నవింపుచున్నారు.

అవసరాలవారు — స్వామిపరాకు । పెరుమాళ్లు నరుణాంబుజదేవియు గరుడవాహనాధిరూఢులై తిరువీథులు వేంచేయుచున్నారు. స్వామిచిత్తం.

వా. అనిన విని యాయువతీవిశేష యంతరంగంబున సుప్పొంగి రంగుమీఱ కొలువుసింగారం బయ్యెనఁట యెటువలెను.

సీ. నెలఁతయొక్కతె చేరిసిలువుల్ గట్టెఁ జెలువయొక్కతె తామిసిగ యొనర్చెఁ
చంద్రాస్యయొక్కతె జాజిపూల్ ముడిచెఁ నాతియొక్కతె తనుమాల్ జాఱఁ గట్టెఁ
గలికియొక్కతె దిద్దెఁ గస్తూరి తిలకంబుఁ గనకాంగి యొకతె చొకట్లు వెట్టె
జాణయొక్కతె బంగారుహారములను బూన్చె నళికియొక్కతె యఱచట్టదొడిగెఁ
దరుణియొక్కతె హంసపాదట్టి గట్టె, ననితయొకతె దుప్పటిపలె వాటువైచెఁ
బడఁతియొక్కతె చెవులఁ జవ్వాదియుంచెఁ, గొమ్మయొక్కతె తెఱంగున నెమ్మినలఁదె.

వా. ఇవ్విధంబున నవ్వనితలు గొలువ మఱియు నమ్మన్నారుదాసుఁడు వన్నెగా సింగారించుకొనెనఁట యెటువలెను.

సీ. నైపులతిలమిట్టు వామపాదంబున నందెగా బిరుదు పెండెంబు వెట్టి
సాధుబృందముఁ బ్రోవఁజాలు హస్తంబుల నమరంగ కంకణములు పూని
మన్నారుదివ్యనామము నిల్పునురమున మేలైన గోపాలదాళి వైచి
హరినామకీర్తనం బాలించుచెవుల ముత్యపుపోగులు మెఱుపు లూనెఁ
జెలువమన్నారుశ్రీపాదముఁ జెందు, నట్టి శ్రీతులసీదళంబులుం దాల్చి
శిరసునను జాలకాంతులు చెలువుమీఱ, రతుల హెచ్చినపచ్చతురాయిదాల్చె.

వా. ఇవ్విధంబున నవ్విశ్వవిశ్వంభరారామణుండు రసమణిదనంబులుం దాను విహంగపుంగవవాహనోత్సవాలోకనముత్సుకతత్సమయోచితశృంగారంబు రంగుమీఱ రంగశృంగమమతంగజకళత్రాంగికులసమాకులం బైన రాజవీథిని దేజంబు మీఱ విజయుని రీతి విజయంచుసమయంబునఁ గనకాబ్జనాయికాకనకవనీనాయకులు మురిపుమీఱ గరుడవాహనాధిరూఢులై వేంచేసి రఁట యెటువలెను.

ద. సౌరాష్ట్ర॥ ఆది॥ పలుకుల రాణిని బోలువలీలఁగ నక్క, చెలువమున్నా
సును జెంగమును వచ్చెను.

వా. అనంతరంబున మీసరంబుగా నంబుజాక్షుని వెంటనచ్చు వారిజాక్షులు
మునుముచ్చాట పదకేళిక వినిపించినటు నటించుచుండెను.

పదము. తాళిఁబాలా తెమ్మంటా

కాళింగా వన్నెలచే బంగారుముత్యపు ముక్కేరా॥ ౧

మరుఁడు నామీఁద పంతమ్ము నునుతీ మొగులు పోచ్చెరా

గిరికవాహన కొలఁకు చేర్చరా॥ ౨

వా. ఇవ్విధంబున వచ్చెలున సున్నాసును జెంగమును వేంచేయు సమయంబున
నాదిత్య భానంబులగు యోగానందాన్వయము నుల్లసత్తేజోవిరాజమాను
లైన తెల్లగోవిందరాజులును సముద్రమథనంబున గాంచిన శార్ఙ్గపాణియు
సన్మిత్రరాత్రంబులగు పద్మినీయు నౌరసుదాంతహారి గ్రామనగరిరాజ
స్వామియును నీలాంబుజశ్యామ శరీరంబులగు నీలమేఘస్వామియు శృంగార
వైభరిం జెలంగు సింగపెరుమాళ్ళును వరదరాజనాయకులుం రఘునాథపురి
నరసింహులును రఘునాథనరనాథప్రతిష్ఠితుం డగురఘునాయకులును
రఘునాథపురాగ్రహారాగ్రనివసంతుండై యుండు శ్రీనరఘునాయకులును, ఆ
రఘునాథనుమజనాయకులును రంగప్రవాహములగు తిరుమంగయాళ్వారు
లును ముఖ్యులుగా సురభీచేతఁ బూజలుగొనుచుండుటనుండి వేం
చేయు మూర్తిగల నిజాలయంబులు సంకేత సవసరంబులవారు బడి
బడి విన్నవింపఁ గొనగనిపించుకొని ముందుగ భేరీశతంబులు బోరుకలంగ
నముంకచతురంగబలంబులు పంకజీగ సమరముగు లగు నొంగులును
జోక్యంబులగు టెక్కెంబులును సగుడులగు బిరుదులును మానుజసయు
నోత్సవతారంబులగు నారతోరణంబులును బాలదాసింను దాలుది
వటీలును నెవవనలఁ దీరు సంకీర్తనంబులు తేరులును ప్రాపీణ్యంబు మీరఁ
గావింను రావణ కుంభకర్ణ వాలి సుగ్రీవ హనుమదాది భావంబులు
మించు దీపప్రతిమలును . నవ్వు తెపమేగున్న దివటీలును నెంచఁదగి మించు
కంచు, వెండి, బంగారు దీపకోలలును రాణగల బాణవిద్యలును వండిగా
నిండియుండ గోష్ఠనోత్సవ శోభితానవస్త్రాపహారణభాగవతులును నింపుల
వసంతకేళికవిధంబును నుయ్యాల మల్లయుద్ధ రాగంబును మొదలుగాఁ
బలనగలఁ గన్నితనవ్వు జన్యంబుప్రసంగులును విజయరాఘవ భూచక్ర

విభుండు సమర్పించు భూచక్రగొడుగులును సౌవర్ణరాజచ్ఛత్రచామరధ్వజ వ్యజనాదులును, రంగారు బంగారు పనిహారువులు గలహారిగలును నిరుగడలఁ బాలుగా నడవఁ బొగలేసి పగలువత్తులు మున్నుగా వెన్నెలలు గాయ, యుగ్గాళెలు బూరగాళెలు దిగ్గనారింబులు నగ్గలంబుగా మ్రోయ వాద్యంబు లగుచక్రవాద్యంబులును, రంగారు సంగీతమేళంబులును బాలి కలు పినుపించు కేళికలును సన్నిధం జన్నమీరాజ వెనుకదిక్కునఁ గనక ప్రతిమాచిత్రితంబై యుప్పరం బంటు గొప్పపూచప్పరంబు వసరి నరగజం బులును గజంబులమీఁది నిశానులు దిక్కులఁ బిక్కటిల్ల నొక్కటిగఁ మ్రోయు పల్లచెంగములపల్లి కాంబయు శ్రీరాజగోపాలస్వామియు రాజవీథిని దేవంబు మీరాజ వెంచేయు నవసరంబున నవ్విజయరాఘవేంద్రుఁడు జన్మ ములును దాను గోరకమీరాజఁ జేరికఁ జేరి సేవించి మాదిస భావించి ప్రదక్షి ణంబు గావించి తీర్థప్రసాదంబు స్వీకరించి యిమ్మన్ననారుని నమస్కృతి చేసి పలు యిటులనెను.

సీ. కనుగొనసము చిల్కు కపకంటిసరాపులు గరిమతో భక్తులఁ గాచువానిఁ
జంగమానునుముంచు నందంబుగనుపించు ముంగకనవ్వులముద్దుమోమువానిఁ
బన్నంబుపై ప్రాలు భ్రమరం బనన్నిను మటికిసుగొట్టు సేటువాని
విజయసారథియాట విజయంబు చేసుగొప్పు కనకవేత్రము కేలఁ గలుగువాని
నోఁదలను నైరిముడిదాల్చు నందగాన, గొప్పు పొక్కలు వినులనొప్పువాని
రాజితం బనకసకాంబరంబు వాని, గంటి మన్నారుఁ గన్నుల కఱవుదీఱ

వా. అని యన్నుతించి విజయరాఘవచంద్రుం డు చంద్రవదనలం దాను నయ్యదు కులచంద్రు నగ్రభాగంబున సంచారరాదగోపాలుండోయని ప్రపంచమూ హించ నచ్చటికి మచ్చకంటులు ముచ్చటదీర నచ్యుతవిజయరాఘవేంద్రుని విలోకించ వచ్చిరట యటులనెను.

శుద్ధసావేరి॥ ఆది॥ ప॥ అంగజునిచెలువుని నేఁడు మన్నారుదాసుఁ, బొంగుచుఁ గనుఁగొని పూనివేడుకను॥ బంగారుమేడల బాగుమీరంగఁ బౌర, శృం గారంబు లెల్లఁ జేరవచ్చి రపుడు.

వా. ఇవ్విధంబున వచ్చిలవలు (వచ్చి) విద్యుల్లతలవలె నచ్చటు నేమని ముచ్చట లాడుచున్నారు

ద్వి. చెలువమున్నారుదాను చెలువంబుఁ జూచెఁ, బలిమఁ బోరే యుక్తి తలయూఁచిమె చ్చెఁ, జానుమొక్కతె వానిచక్కఁదనంబు, వేమారుఁ గనుఁగొని విస్మయంబందె

మవిశనెుక్కెనవాని మొయ్యారము చక్క,నవ్వునొరయనిమొద్దు తూచాయనిలిచె
సుదతిరొుక్కతె వానిసొగసుఁ [illegible] గాను, నదిగాక్షి వీఁడెవో మన్మథుండనియె
[illegible] చెపిన మెచ్చి [illegible] రొుకర్తు. [illegible] చేరంచి చెలరేఁగి పిలిచెఁ
[illegible] గుచ్చ [illegible] [illegible]ను, [illegible] నొక్క [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ననుఁ [illegible] యనియె
నే వింతదానా నీ వింతసేయు, [illegible] [illegible] రావు సేయుక నె
వింటిరో [illegible] [illegible], [illegible] [illegible] [illegible] జగిలి
నీసాటి లిండ్లు నేయుచున్నారు, చేసిరో [illegible] జెలియ [illegible]
[illegible] [illegible] [illegible] లివదు, సామ్మేమి [illegible] [illegible] వాని
వీని మెప్పిం[illegible]నే [illegible] నేను, [illegible] [illegible] [illegible]
అనిముచ్చటలు [illegible] [illegible], [illegible] [illegible] [illegible].

వా. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] మోహంపు[illegible]
మునిఁగి [illegible] చేయుచున్నారు.

ద - [illegible] - [illegible].

[illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]!

[illegible] - [illegible]. [నాగా

చక్కని [illegible] [illegible], [illegible], [illegible] [illegible] [illegible]
వా. మఱియు [illegible] [illegible] [illegible] [illegible] జూచి [illegible]చున్నారు.

[illegible] - [illegible] - ఆది.

[illegible] [illegible], [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] ॥ ౧
[illegible] [illegible] [illegible] [illegible] సేయనేరగా
[illegible] [illegible] [illegible]. ౨

వా. మఱియు [illegible] [illegible] [illegible] జూచి [illegible] చున్నారు.

ద. మోహము [illegible], [illegible]
మోహనాకార [illegible] [illegible] [illegible]. ౧
నీవుసేసేది మాయగా, [illegible] [illegible]
[illegible] [illegible], [illegible] [illegible] [illegible]. ౨

కళ్యాణిరాగము - ఆదితాళము.

కొమ్మ రమ్మని చీరరా కులుకు గుబ్బలు చేరరా
కమ్మవిల్తుండు పగదాయెరా కలికినీ కేలు లేదాయెరా.

వా. మఱియు సిద్ధలు కంజాతులు తంజాపురాధీశ్వరునిం జూచి యీమను చున్నారు.

భైరవి - రూపకము - ౨.

ఆశ. కురా నేను స్నేహశబూ నేక్, వాశియా యే స్నకర్కా పి వళవృక్షి మక్దాల్ వాడా.

నాగగాంధారి - ఆదితాళము.

సొల్లెవాడా సౌందరగస్యం సొల్లెవాడా, యల్లాగుం గేళ్కు చొప్పన్న లెదా యున్న యిరుక్కప్పోరా.

వా. మఱియు నొకవిలాసిని కళానిధిమూలునిం జూచి యీమను చున్నది.

౫॥ సాళగసౌరాష్ట్ర - ఆదితాళము.

బేగ బారో స్వామీ బేగ బారో త్యాగభోగరాయ నయధనఘనాను.

వా. ఈరీతిం బౌరనారీతిలకంబు లంగరంగంబుల పులకలు పులకరింప మెచ్చగా నమ్మిత్రవిజయరాఘవసింగమున్నగోని యనంగునిబారి సైరింపలేక చొక్కి తిక్కి యలసి సొలసి ఆదేశావ్యస్థచిత్తులై యున్న యనంతర కన్యాసంవిధానం బెట్టిదనిన.

ద్వి. ఆవేళ నొకయింతి యంగజాపంతి, చేమంతిపువ్వుబంతి చెలులమేల్బంతి
చలువవిల్తునిగారి చికిలిమేల్గారి, ముగుదపుసాత్వికనగిమ్ము ముద్దులగుమ్ము
యంబుజన్మాదుపాలి యలినీలవేణి, కలహంసగతి కలకంఠకంఠ
యలజస్వనపుచాన యిభరాజయాన, పాలదాల పూమొల్క నవలకల్కి
రాజచంద్రునిపుత్రి రమణీయగాత్రి, రాజసభాసన రాజీవనయన
చెంగావివలిపంపు చేలధరించి, రంగుమాణిక్యముజంటరవికయుం దొడిగి
పసిండితళుకు లీనునన్న బాగైనయట్లు, జాజిరింప సంపంగి సరములు చుట్టి
తీరుగాను గస్తూరితిలకంబు దీర్చి, హారంబు లురమున హాసువుగాం జేర్చి
పంజాలకమ్ములు బాగుగాం బెట్టి, రంజిల్లు కంటసరంబులు గట్టి
హాయైన బవిరెలు నమరంగనుంచి, మువ్వుగా ముత్యపుముక్కు ధరించి
ముంగిటి అసరి పెంల్ ముద్దుకంటియును, మంగాముదంబుల మొదలుగాంగలుగు
సొమ్ములెల్లధరించి సొగనుమీఱంగం, గొమ్మలు గొలువంగ గోపాలుంజూడం
గంటునిచేయమ్ము గతి సౌధమునకుం, గంతిమతీసతి కడువేడ్క వచ్చె.

వ - బిలాహరి - ఆది

గతినాలయుందల రాజింపఁగ, సతులతోఁ గాంతిమతి సౌధంబుఁ జేరె.

వా॥ ఇవ్విధంబున వచ్చిన కామునిచ్చెకంటి పచ్చవిల్తునిం గన్నయ్యను నెయ్యంబున సేవించి మదిని భావించి తనముచ్చట లిచ్చనవిడిగా నేమని విన్నవించుచున్నది.

ద - ఘంటారవము - ఆది.

చక్కెరవిల్తునిం గన్నచక్కనివాని, దిక్కులకీర్తిచే నెక్కినవాని. ౧

భుజబలంబునఁ జాలఁ బొగడొందువాని, విజయునిగీతిని నెలసినవాని. ౨

కలవానిలో సాటిగలవాని నేదు, చెలువునిగాఁ జేయు చెలువనున్నారు. ౩

వా॥ అని యారాజకుమారిక తనకోరిక మన్నారునకు విన్నవించి కందర్పకోటి సౌందర్యధుర్యుని, ఆశ్చర్యచర్య నాస్యహాసనునిఁ జూచి యాసూనసాయక జనకుం డగు నానాయకుని జేరి చేసె నని మదినిముదమందు తనపక్కనున్న ముద్దియల విలోకించి కించిదవనతాననయగు సలుగిళ్ళ యగు సారెకు చెలువునఁ గనుఁగొనరు విలోకంబులఁ జేయుచు సద్దులన మన్నారునకు సన్నుతివిజయ రాఘవునకు నేదారిని తెలసంబుగానని యనుచున్నది.

పద్యం కాంతిమతి చదివేది

సీ. వక్షస్థలంబున వన్నెకెక్కిన ముచ్చ లొలికెడిం బగు వనమాలికయును
సరిలేనికరముల శంఖచక్రంబులు నవరత్నమయమైన నవ్యనేత్ర
మనుపము భ్రమించు కనకాంబరంబును గమనమ్ము మిగుల నద్భుతము లనంగ
ముం జేతులను బూంచు ముత్యాలఁ డియముల్ చరణపద్మమునందు బిరుదు పెండె
మును రెన్నటి యందును నందముగ నె, యంత భేదించినను భేద మెఱుఁగరాదు
కావునను రాజగోపాల దేవుఁ డితఁడు, దనర సారూప్యయంబును దాల్చె నేమొ.

వా॥ అని శుభోదర్కంబుగా వితర్కింపుచు నాబాలార్క తేజసి లక్షణోజ్జ్వలం బగు వక్షస్థలంబున భద్రప్రదం బగు మన్నారుదాసముద్ర గనుంగొని యితండె రతివల్లభనిభుం డగు మన్నారుదాసవిభుం డని నిర్ణయించి యాపూర్ణేందువదన తలయూఁచి యాయందం మాచంద మారువాగంబు లావన్నె లామిన్న లాయొయ్యారంబు లాముద్దు లాసుద్దు లామేటితనము లావలపు లాసొంపు లాచక్కఁదనము నాహావు నానాపు నాజవ్వనంబు నాహావ మాభావ మాయనుభావంబు లాదిగాఁ గలుగు మిగుల శృంగార విలాసకలా కలాపంబుఁ గనుంగొని యనంగుని తాపం బాఁపలేక చాపలంబున నేపుమాని

యాపన్నాథగం కెరంపగొని వేదండయాన చంపకగంధి యగు ఖంపపర శుశిరోభూషణంబు భీషణంబుగాఁ దోఁచి చెన్నువిరాటిఁ గన్యాంతఃపురంబుఁ ప్రవేశించెనఁట యనుచునాలెను.

వా॥ ఆసమయంబున సమగ్రనూతనమనోహరుండును లీలగా నాచోళధరణీరమణీ పరిణేతయును దమితను నేవులు సేసి నెలకొనుచుండు వేళ సకలజనస్తోత్ర పాత్రంబగు వసంతోత్సవకథాసూత్రం బెయునాలెను

ద్వి॥ అంతట రాజచంద్రాత్మజ వేడ్క, నంతఃపురముఁ జేరి యతివలుఁ దాను బుష్పంపుబంతిగా బొంసేసి మెన, జవ్వాదిగంధి పూసరములు గుట్టి కప్పురంపువిడెంబు కడువేడ్కఁ జేసి, నృపతిళంనస్పువి నిద్దురనుంచి యుంగరాలు మోఁగుటయుప్పలు బస్వోలించి, నెలఁతసుఖంబుగా నిదురించువేళ మును దాను జూచిన మోహనాంగుండు, తనసన్నగూర్పుంచి నయఁబ్రకటించి కురులు మున్నఁగ దివ్వె క్రొమ్మరించి, పివాదిసరములు వేనలిం జుట్టి మోము మోమునఁ జేర్చి ముద్దిడి నిండు, ప్రేమతోఁ గౌఁగిటబిగియించి పెనఁగి మొలకచన్నులు చీరి మోవియుఁ గ్రోలి, నెలవంకముఖులు నవి నవి పొనఁగి యురపున తొడలపై నుంచి లాలించి, తరుణి నేమన్నారుదాసుండ ననుచు - - - - - - - - - - - - నేగుపు మొఅసి, - - - - - - - - - - - - యుల్ల కలిగిని మేర్కని కలకంఠకంఠి, వెలవెలం బోయును విస్మయంబందె.

హా॥ ఇలాగున మేలుకొంచి గాలికానునే స్వప్నఁ గనునమ్మలు ముకుళభవం పంజేసి పూర్వానుభవంబుగాన లేక విరహంబోనలేక తనలోఁ దానే మునుమున్నది. కాంత మతి చదివే పద్యం.

గీ॥ రాజగోపాలుఁ జేటికి రాజవిధ, నచ్చు సేవింప నేనేల వచ్చి తపుకు విదయుగాసునవిభుఁ జేల వేడ్క నచ్చు, నమ్ముఁగా కేమి కల నేల వచ్చె సఖియ.

వా॥ అని యానవసగంధి తనచెలువుం ము కలలోన బాళిచే లాలించిన లీలా విలాసంబులు తనలోన తాను దలంచి కలంగుచు నచ్చుటకి వచ్చిన నచ్చెలులం జూచి యేమనుచున్నది.

పదం - కాంభోజి - అటతాళము.

చెలువుగా నేఁడు నాకలలోన వచ్చిన, చెలువుఁ జేఁ జే చెలియ చెలువుఁ జేఁ జే. ౧
ముద్దుఁ బెట్టఁగ వాఁడు వద్దు పొమ్మంటినో, ముద్దుఁ దేలించి సొక్కించవలెనో. ౨
మొలకచన్నులమీఁద నెలవంకలుంచితే, వద్దువొమ్మంటినో లేక వాడు సేసితినో
నీవి యంటఁగఁ దాళనిలువరాయుంటినో, యావగి వలచఁగ నౌను గావంటినో.

వా. ఇవ్విధంబున దవ్వని యవ్విభుని గలవరించి కలవరించిన నంచెమున్న మించుఁ
బోణు లొకరికొకరు మోములు చూచికొని చిఱునవ్వు నవ్వి తమలోఁ దా
మే యనుచున్నారు.

ద - ఘంటారాగము - ఆదితాళము.

తెగునాళ్లె యెవ్వారు తెలియలేకపోరు, తరుణి యిది సద్దుగాఁ దా నేల వచ్చె ౧
రాతిరిపొద్దున రమణి రావచ్చుంటు, చేతులాడించని జాణలాడీని ౨

సావేరిరాగము - ఆదితాళము.

అంటది మాటెనా ఱాపట్టభద్రుని, మాట లేటికి నాని నాయకులో నేను।
కనుఁగొన్నయంతనె కలలోన వచ్చె, నసఁబోణి చెంతఁ జేరిన నెంత యానో॥

నటనారాయణి - ఆదితాళము.

ముద్దువలె నుండు నా ముదితగుణమాటలు, పద్దెలు వినినేని పసిడిగాదా
బుద్ధిగా దిది నీకుఁ బోలుఁతె యేమి నేవు, గద్దెలకొనములు కాదు చాలింపు.

సురటిరాగము - జంపెతాళము.

పూఁపచన్నులపడచు యేపున్యమొదుఁగదు, పాపజాతి మగుఁడేల రాపు సేసీ నీ
నిన్నుఁ బిలువఁ బోఁతె నగలు, కన్నెఁ బోసేవు కొంచెగ తావా కాని॥

భైరవిరాగము - ఆదితాళము.

ఏలాగు నైనాను నాయింటివలపు, బాలిక యుమ్మ మునికొని పిలుచేయుగాదె

వా. అని యుక్తిప్రకారంబున దవ్వులు బహువిధంబులఁ బనుపనొనిధభంగింబు సేయఁ
దలంచిన తలంపునఁ గలంగి నారద మునిమారాజకుమారి యమునిదూఱు
చున్నది.

ఘంటారాగము - అట - పల్లవి. [గలరా. ౧

చెల్లఁబో యుండవలె చెలులు గిలిగిన ఫలము, ఉల్లంబు లాలి నాకాని యొద్దిక సేయఁ
కలలోన నేఁడు నా చెంతవుసి గున్నంటినా, నలినాక్షు లెంతలు పన్నె దూరెదరు.
నచ్చితనేవారా యవలపు పుట్టించదాలె, యిచ్చగి ప్పగా నాగు సలందములఁగూడి. ౩
వలపించి కలయసి వానిం దేనోక, మొలకనే సెగరుగా సుదతు లందఱు నన్ను. ౪

వా. అని యుల్లసంబు లాడి సల్లాపధరం జూచి యల్ల కల్లరిచెలులే మను
చున్నారు.

కేదారగౌళరాగము - ఆదితాళము.

వలపనంగ నేమి చెలువుఁ దవంగ నేమి, నలినాక్షి యన్న నేర్చినా వెచిన్న దానవు.

ఘంటారవము - రూపకము.

కలలోన వచ్చిన కాంతుంజూపు నేఁడు, చెలియ యీమాటలు నేర్చెనా నీకు.

కన్నడరాగము - ఆదితాళము.

కులకాంత లేయగారు వలపు లేయగారు, నిలుపవే యింతట నీసుంకుగుణము.

ఘంటారవము - అటతాళము.

భళి రాజచంద్రుని పట్టినెప్పట్టి, కలఁగుదువా నీవు కలగని మగువ.

వా. అని యారీతిరుకులు నీతిగాఁ దెలుప వలపు నిలుపలేక బాలిచే బాలిక యే మనుచున్నది. .

ద. సావేరిరాగము - రూపకతాళము

తరుణులారయీనీతి తనకుఁ గొంత తెలియునే, మరునిమాయలచేత మనసు కలఁగీని

మధ్యమావతి - అటతాళము.

కులసతి కీలువంటి కోర్కెగానంటిరే, భళి కళావతిపట్టి పట్టభద్రుంచుస నెలియురా.

గౌళిపంతు - అట - దరువు.

బాల నీకుఁ జెలువుంచని వలపని యేమనేరే, స్త్రీలని పురుషులని చెల్లఁబోలేరా.

పూర్వి - ఆదితాళము

నెరజాణమాటలు నేర్చెనా యంటిరే, నాయ నీమాటలు నేర్పం నలెనా

వా. అని యిప్పిధంబున నన్నవజగంధ తనవంచనుండు వేవంచగి మనలఁ గినరుగాని యస్మనుగను దెసలచూచుచు వెసఁ గుసుమాయుధుం డంపజాలపరం పరల వెంపరిలాడ సొంపు విలి యానీకు కానిపై నాటంపు ప్రేమ మాటలేక మాటలేక తన్నీగు గ్రమ్మ విన్నన యగాకున్న నన్నగాఁడి గెమ్మ దాని నీహా సాగి గానగాహానం బుహింబి యూహాలగార్లు లెంతయు నంతనొంది చంతఁ జేసి తంతన్యమానసం తాపచింతాపరాంతివాంతో తై తనులోఁ దామే మనుమనార్యు చెలికత్తెలు చదివే పద్యం.

సీ. పలికిన మనసోఁ ప్రతిమాట నొక్కదు పలుమారు తనలోన పల్కుఁగాని
చేయి వీకేయురాఁదఁ జేర్పంగ నొల్లదు చింతచేఁ జెక్కుటఁ జేర్చుఁగాని
సొంపుమై రాయుంచఁ జూడఁగా నొల్లదు స్మరశక్తును వలగఁ జూచుఁగాని
రహియించుచిత్రము వ్రాయఁగా నెంచదు నమనుతఁ గొనగోల వ్రాయుఁగాని
వేయుఁ జెప్పంగనేల నీ నెలఁది కిపుడు, మనన తాపంబు నన్నదిఁ గుదురుకొనిరెను
నలిదఁ గన్గొని మన మిటు లోర్వవచ్చు, నంతకీచింత యేరీతి నాపవచ్చు.

వా అని యీలాగున బాలిక లాలోచన సేసి యానారీతిలకంబు నొకరీతి నూఱడించ నెంగునుయుంబున నాకాంతల కాకాంతి మలికివి బరిప్పగోచితవచనరచనాచమత్కారంబు నడిపెనంట యోటునలెను.

పూరివి - ఆదితాళము.

నీయంచసొగసెల్ల నాయింపునను మించు, నాయంచనడలేల రమణినాకవే వేళ
ఓ రాజముఖులార యీరాజహంసనో, యీర్ష్యారింపున పలుచూచు దారిగోదుదును

మాంజి సెన్నాసి - ఆదితాళము.

ఇందునునగలు నీకు నింద [illegible] పుడు, పిందారగించ నీ విందేల రావు. ౩
తాపించిన రాగమోవిరీ [illegible] గాని, విరాపించు నేనొల్ల మీవల్లనేమి. ౪
కప్పెట్లుగ కాకి నవ్వకయుంటి, [illegible] పంక్తి నమ్మ జీవుగాదా. ౫
చెలియున్న నిదానుఁ జెలియ [illegible] కుచేలువబొమ్మల పంక్తి చెలువున నమనే.
వా అని యిట్టు నావారిజాక్షులు నేమని దీనిమ్మన్నది.

[illegible] - ఆదితాళము

హితమైన [illegible] తెవ్వనన్న, [illegible] గల్పు నిచయా రాఘవుఁ [illegible] గప్పులను.
కనుతప్ప నేసిన కలికి [illegible], యున [illegible] నాఁడు నాఁ [illegible] నిల్చిని.
ఎవని [illegible] యుకు నా [illegible], మరి [illegible] మున్నదని ౩
వేములు నవ్వరి పీగునా బిలిచి, ప్రమా [illegible] గుదానా యనేపను వచ్చెను.
వా. అని మనోరథనాగరాఘ [illegible] కలికను జేలు బాల్వినను జూచి యాచక్రోవిలోచన [illegible] నిలుపనలపి గావని తంపుఁ [illegible] యే వెఱవు [illegible] వింపవలె నని యొక దారిఁ [illegible] యారాము దేశ ప్రవేశంబు సటించిరంట యోటునలెను.

[illegible] చనము [illegible].

సీ. [illegible] గలిలించెఁ [illegible] యొక తె
జాలు [illegible] చెలంగు చక్క [illegible] సరించి [illegible] గొనుచుఁ గొను గాంత యొక తె
బంగ [illegible] వేడుకఁ [illegible] యొక తె
జత [illegible] యొక తె[డు
అ [illegible], [illegible]
లలిత [illegible], [illegible] యుద్యానమునకు నచ్చె.

ద - మోహనరాగము - రూపకతాళము.

శృంగారవతులెల్లఁ జెలియనుదోడ్కొని, శృంగారవని లీలఁ జేరి రావేళ.

వా. ఇవ్విధంబున జవ్వని నవ్వనికిఁ దోడ్కొనివచ్చి యవ్వనజాక్షు లవ్వనవైభవంబు లేమని వర్ణింపుచున్నారు. చెలికత్తెచదివే పద్యం.

సీ. కొమ్మరో చూచితే గుంపులై యున్నవి పనసకంబులును రసాలములును
గన్నెరో చూచితే గాటమై యున్నవి నారికేళములుఁ బున్నాగములును
జెలువరో చూచితే చెలువమై యున్నవి నారంగములును జంబీరములును
దరుణిరో చూచితే దట్టమై యున్నవి ఖర్జూరములుఁ గర్ణికారములును
మగువ చూచితే మొల్లలు మల్లియలును, రంగశిఖరి వెంకటాద్రిపాదములను బొండుమల్లె
లల్లిబిల్లిగ నల్లెనే వలువరానుము, పలుకుల ముక్కిలి పలికె నిచట.

వా. అని పలుకుచు నలసగమనలు వనవిహారంబు సలుపుచు నవ్వని నవీన శిశుక కోకిల కీరనికర కేకికులకోకకలహంసకోకిలాదికలకలారావంబు
సాగించనేరక కొందరును లయ్యవసరమున దేవతారాధనసాధనంబులు సంపాదించిరంట యాయింతులెను.

దరువు - కళ్యాణిరాగము - ఆదితాళము

విరులు విదియముతెచ్చె విరిఁబోణి యొకతె, మునుగుదునిబూజసేయు మురియుచునపుడు.
పల్లవంబులు దెచ్చెఁ బల్లవాధరి యొకతె, పల్లవంబులోఁ బుష్పహారములు నేలుపువరకు
పత్రంబు లొకతె తెచ్చె పత్రలోచన రతి, మాత్రసంబుంజింప మిక్కిలిఁ దెచ్చె. ౩
తోయంబుఁ దెచ్చె నొక తోయదవేణి, కాయసంభవు నిర్ఘోషంబులలో సంగుటకు
చందనగంధులొకతె చందనంబును దెచ్చెఁ, జందమామల్లున కందంబుగాఁగ. ౪
కర్పూరగంధులొకతె కర్పూరంబును దెచ్చె, నర్పించ బాలుని కాంతులీయ. ౫

వా. ఇవ్విధంబునఁ బువ్వుఁబోణులు శ్రీవలువ దెచ్చి యువ్విరిఁబోణిచేత రతిరాజపూజాసంవిధానంబు నడిపించిరంట యాయింతులను.

పద్యము, కవివచనము.

సీ. సంతసంబున నింతిఁ గంతుని బూజించి యుంత్రము కాఁక నాఁటంతెనును ము
నంగనామణులెల్లఁ జెంగల్వపూదిగ్గయు చెంగలనెంతయు రంగుమీరు
నురిపొన్న క్రిందట పానుపులుగనిపించఁ గ్రొత్తైన పసపుచప్పరం మొనర్చి
పన్నీటఁ బనినిచ్చి మిన్నగాఁ గనుగట్టఁ దిన్నగా గంధంపుఁదిన్నె నైచి
గాతురిచాలంగఁ గస్తూరి చేతనలికి, నిగ్గుదేటంగఁ గపురంపు ముగ్గు నెట్టి
తమ్మువిరికెంపుఁ బటముఁ గమ్మనలఘు, గోవజవ్వాదిచే నిడఁబానమొంర.

మ. రతిదేవిన్ కరగాంకుని న్మనుభవ ప్రాణంబుల న్గంధమా
ఘనుని న్స్మరకరు న్వసంతు సఖుని న్బ్రోపంబకానంబునం
దత్తును గోకిల శారికా శుకతతుల్ దద్భిన్నలాసంబులన్
జగములన్ లిఖియించి నిల్పి నుదుటం జూపున్న మొప్పారఁగన్.

వా. ఇవ్విధంబున సంవిధానంబు గావించి బింబాధర లోకంబులు కంటికి చే శంబరారాతి దేవతారాధనంబు సేయం దొడంగెను.

కామం ధ్యానం ధ్యాయామి, శ్రీనాగ మావాహయామి, సూనశరాసనాయ నమః సింహాసనం సమర్పయామి, అనంగరూపాయ నమః అర్ఘ్యం సమర్పయామి, వాత్స్యాయనసూత్ర ప్రతిపాద్యాయ నమః, పాద్యం సమర్పయామి, త్రైలోక్యమోహనాయ నమః, ఆచమనీయం సమర్పయామి, మానినీమానాపహారిణే నమః స్నానోపహారం సమర్పయామి, కనకాంబుజహారా మకరకేతనాయ నమః కనకాంబరం సమర్పయామి, చంద్రవదనారవిందమధురసాస్వాదనాయ నమః చందనం సమర్పయామి, అక్షతాక్షతాయ నమః అక్షతాన్ సమర్పయామి, కుసుమాయుధాయ నమః నానావిధకుసుమాని సమర్పయామి, అనుపమానసౌందర్యాయ నమః ధూపం సమర్పయామి, విరహిజనసంతాపాయ నమః దీపం సమర్పయామి, హృద్యనైవేద్యాయ నమః నైవేద్యం సమర్పయామి, పంచబాణధారాయ నమః తాంబూలం సమర్పయామి, సకలలోకనాయకాయ నమః నీరాజనం సమర్పయామి, సకలజనరంజనాయ నమః పుష్పాంజలిం సమర్పయామి.

వా. అనంతరంబున సురాంగనలు రతిరాజున కారతు లిచ్చం దొడంగెను.

దరువు. అనఘుకెనరుచు నీరజేక్షణ, ఆరతులిదిగో రతిరాజునకు.

వా. ఈవిధంబున నానాశాచెలు ప్రౌఢవిలాసవతులు షోడశోపచారంబు లాచరించఁ జేయుంప శంపాంగి సొంపుమీఱ నభిమతార్థవిధాన సమర్థుం డైన మదనదేవతను విన్నవింపుచున్నది.

దరువు. మదనరాజ నే నీకుఁ బలుమారు మ్రొక్కెను, జెలువము న్నాగదాసుఁ జేకూర్పవయ్యా.

వా. అని మఱియు నేమని ప్రార్థింపుచున్నది.

శ్లో. రతీశ త్వత్ప్రసాదేన రఘునాథనృపాత్మజః
మమ నాథో భవేద్దేవ రాజా విజయరాఘవః.

వా. అని ప్రార్థించిన తత్క్షణంబ పక్షిణసాళియైన యయ్యంగనకొంగు ముడి
ఘటించె నత్తఱింగున కనంగుండు తొంగు మాపక కృతఘ్నకృతోపకార
న్యాయంబున నాయంబు నప్పి యూరాంబుజాక్షి కాయంబున గాయంబులు
సేయ పాయి లేక హా యని యార్యంపాయజముఖి లజ్జ యుజ్జగించి సజ్జ
నున్న యజ్జాజముఖులు దెలియఁజాల సుజ్జగంబులు తన్ముఖంబుగాఁ దోఁప
నే మనుచున్నది.

పల్లవి - భైరవి - ఆది తాళము.

అం॥ పురంబున కళ కింతయును లేక యింతగా పేఁ డేకీతి నచ్చెనే ॥ పదం॥
ముద్దుఁ బెట్టి ముందుగా మోపి గంటివేసి, సుద్దులం దేలించిన జాణగాఁడే వీఁడు.
మచ్చికసేసి నాతో విచ్చలవిడిగాను, ముచ్చటలాడిన మునిముచ్చు గాఁడే వీఁడు
నిన్న రాతిరి ప్రొద్దు నీటుకాఁడై వచ్చి, కన్నె నావగానధనము గొన్న కన్నగాఁడే వీఁడు.
వా॰ అని మఱియు నే మనుచున్నది.

యదుకులకాంభోజి - అట తాళము - పల్లవి.

తామసము సేయనేలరా, తనుతాపఁ గౌఁగిలియరా, కామునిపు పచ్చి బో
యరా, కాఁకఁ దాఁక జాలరా. ౧
చెలువుండ గుబ్బల నలవంకలంటితే, పలుకుల పిబ్బెపుగబ్బి గుబ్బలగుమ్మరా
నలుపు రెట్టింప వాతెఱ తేనె యానితే, వలచనసి కెమ్మోవి పలుగంటి సేసెరా
నెరిజాణ జవ్వాది నెమ్మేను పూఁదితే, నేనుసరాజ నేను గౌఁగిలించెరా. ౨
సంపంగి సరములు సొమ్ముంచి చుట్టితే, యింపున జడకొప్పి యేను గొట్టేరా ॥
- - - - నీవు నన్ను సరగున ఁగూడితే, మనసారు - - మెప్పించెనా మన్నారుదాస.
వా. అని మఱియు నే మనుచున్నది.

కేదారరాగము - అటతాళము - దరువు. [రా

చలము సేయ నేలరా సామి నీకు మ్రొక్కేరా, తెలిసి విలుకాని కేళిని వివిధముల నన్నేల
ముద్దుఁ బెట్టరాయని ముదమున నేవేఁడితే, నా గ్రక్కుఁ జేరఁదీయక యోర మోము సేసేవు
వా. అని మఱియు నే మనుచున్నది.

కళ్యాణి - అట తాళము - పల్లవి.

వింతదానవా నే నీకు విజయరాఘవధీర, యింత దాఁప నేల యేలుమి నాననియరా.
సిగను విరులు చుట్టి జిగిమించు బుసాని మాలు గట్టి, బిగువు గౌఁగిటఁ జేర్చి ప్రేమ
రెట్టింప. చిగురాకు గెమ్మోవి చెంగి నే పలుగంటి సేయ, నగినకారణమేమి
నామీఁదా నె దెలుపరా.

నా అని మఱియు నే మనుచున్నది

ముఖారిరాగము - అటతాళము.

భూనాథుండ నైతే పొగడించుకోవలెఁ గ, మానవతులందో దొరవైతే
మన్నారుదాస చెల్లునా ౧

నారీతు నీచెక్కిలి నొక్కి సరసాన కొంగుజీరి, గాఢముగను ముద్దు పెట్టి కౌఁగిటఁ జేర్చి
చేరి నాపుక్కిటివిడెము చేలిమితో నొసఁగంగా, ఓరిరారా యనిపిలిచి తేనోపవ నేవు.

నా. అని మఱియు నే మనుచున్నది.

కేదారగుప్తి - అటతాళము - ఏకము

వద్దురా నే నీకు ముద్దురా మన బిడ్డలుఁ గూడిన
గిద్దెతో మనమని ఎద్దులన్నియు మఱి గద్దులఁ గాదా. ౧

ఏఁటికిరా నను వింత సేతురా, యాలాతిని నాతోను
బాసలు లాడెద నీమాటలు గాదురా గాటిది పేళి. ౨

మొక్కితి నేను నీకుఁ జొక్కితి నిక్కి పని మాటయాఁ
జిక్కితి నన్నింక నుక్కు నేనేరా చక్క నివాడిరా. ౩

సావేరిరాగము - అటతాళము

ఏలరా నేఁ దాళఁజాలరా, చాలు నీవు నేను తాళియున్నాను
బాలా రమ్మని నన్ను లాలించవేరా. ౧

ఈడరా నను దయఁ జూడరా, కోడెకాఁడ నుసంను
దాడిచెప్పినిపుడు మోసిన మన జోడుగూడి చేకోరా. ౨

వింటిరా నీ నగలెల్లఁ గంటిరా, ఇంటివింటి నిగ
వంటబంటు నాపై కంటుసేసిని మాయింటికిగారా. ౩

భూపాళిరాగము - అటతాళము.

మానరా మగని పాద మానరా చాన రమ్మని పొగపి
తేన లేరా మేలుదాసరా నే నీకు దానరాధేయు. ౧

మెచ్చరా నీమనసు వచ్చరా గమ్ముల సేయక ముచ్చట దీరంగ
హెచ్చు ప్రేమ వీడుగుచ్చి కౌఁగిలిరా. ౨

పలుకరా నాపై వలపు చిలుకరా యభయమునొసఁగుదు
చిలుకకు నులుకుదు మొలక వెన్నెలకు వెలవెల నొదు. ౩

కన్నను వయసునఁ జిన్నను వెన్నెలకాటను విన్నగాతిరిగాండి
నన్నింతయేఁతురా మన్నారుదాస. ౪

వా. అని మాలికయు నీ మనుచున్నది.

పల్లవి. గాగా మొక్కగా విజయరాఘవధీర కలకలానములు గులికెడుచిలుకల
పలుకులు చెవులకు ముదకులగాగా ౧

మరుగిరిశిఖరముల కనకరుచియురమున మెరయఁగఁ గపురలిదురమున దొరసె
తుమ్మెద లొమ్ముగ దొమ్మిగఁ గ్రమ్మఁగ, భ్రమరి నెమలులు మురిపించెరా॥

వా. ఈ వాహన మదన వేదనోన్మాదజనితవికారంబులు బహుప్రకారంబులై తోఁచ నాచిగురుఁబోఁడి యొక నెలఁతుకఁబోఁడి యంకంబునం బొంకంబుగాఁ జొక్కి సోలి పగవలి గను యుండు వేళ వాళిచే నీలాలక ప్రత్యాదరంబున శైత్యోపచారంబు లాచరించిరంట యెఱుంగవలెను

ఘంటారవము - ఆదితాళము.

మదనతేరుయొక్క ముందుఁ బన్నిన సుదతియొక్క తెప్పలు నగటిచే విసరె.
జలజాక్షి నేత్రాంత తేజములు నగంధమునలఁ దేఁగలి కియొక్క తే మెట్టుఁగ లువాళిసగుణు.
చెలువయొక్క తే నించెఁ జెందమ్ముపువ్వుడి కలకంఠియొక్క దొరతెకపుంజముగా వ్రి.
గోలయొక్క తే నిప్పి యారాదుప్పటి వెలఁదియొక్క తే యిచ్చె నిగ్గు చెలంతి.
తామరసాక్షులు తెఱుగ నమ్మిన భామయొక్క తే నిల్చెఁ బైపని జలికి.

వా. ఇట్లంగున మత్తకాశినులు శైత్యోపచారంబులు సేయ నప్పడతి నావిస్తరి చిత్తసుప్రతిమకుఁ జైతన్యంబు గలిగిన చెలువుడఁ దలఁచి జెంది కొంతసంతోషదీప్తి తనయుంతరంగింపటిరాక కెదురుచూచుచున్న యాసమయంబున విలాసవతి యను నెచ్చెలి యచ్చటికి వచ్చెనంట యెఱుంగవలెను.

న - సాళగసౌరాష్ట్రము - ఆదితాళము.

ముసువుగాఁ గాంతిమతి ముచ్చట వెలయుచు. విరులు చెండుఁబూని విలాసవతినెచ్చె
వా. నచ్చి యూనుచ్చటి ముచ్చట నున్న నెచ్చెలులఁ జూచి యీమనుచున్నది

ఆహిరి - జంపెతాళము.

చెలియున్నవిరిమేడ చెల్లెఁబో యీవింత, కలికి నేనేరీతిఁ గన్నులఁజూతు ౧
ఏనంత నాగాఁ వ యింతి యెదురుగ నచ్చు, నేను జేసిన నేర మేమరో నేఁడు.
ముందుగా మాటాడు ముచ్చటల్ దెలుపు, నెందుకో నాతో ను నేమాటలాడదు
మారింద యుండఁగా మేలెఱుక వెతకుఁ, గారణం బేఁగానఁ గలిగినఁ దెలుపరే.

వా. అని పలికి యా బాలికను జేరి యేలాగున లాలింపుచున్నది.

విలాసవతి చదివేపద్యం.

సీ. చెదరిన ముంగురుల్ చెలువంబు మీఱఁగాఁ గొనగోళ్ల దువ్వుచుఁ గొప్పుమర్చి
చిటులు గంధపుఁ బూఁత బటువుగుబ్బల సజాజాలు పయ్యెదకొంగుఁ జక్కఁ జేర్చి
డెప్పరంబుగ నంటుపుప్పొడుల్ రాలంగ మెఱసిన చెల్లి నెమ్మేను నిమిరి
చెక్కుటద్దంబుల చెమట పయ్యెదనొత్తి యక్కునఁ జేర్చి నెయ్యంబుతోడ
సఖులలోన నన్నుఁ జాల లాలింపుచుఁ, బ్రాణపదము గాఁగఁ బక్షంగున
చిన్ననాఁట నుండి చేసిన చెలిమిచేఁ, బ్రగుబ దాఁచ నెపుడు మనసుఁ దనకు.

వా. అనిన విని వనజగంధ యాకనకాంగితో నిట్లనుచున్నది.

కాంతమతి చదివే ద్విపద.

మన వీథిలో నిన్న మన్నారుసామి, యనుపొంద గరుడవాహన మెక్కి రాఁగ
మానమింతయుఁ గొంటిమణిసౌధమునను, గనుఁగొంటిమి గదన్నె చెలంగమనము
అంతఁటో నంతఁటో యనహారింపవాఁడు, విలసద్గుణశాలి విజయరాఘవుఁడు
కులసతులందాను గోపాలదేవుఁ, గొలిచినా నాఁడు గన్గొంటిమి గనుక
యాలేయి నిదురింప ననుజోడయమున, గలలోన విజయరాఘవశౌరి వచ్చి
తలకడంబుఁ దీసి దిద్దిన ననుచుఁ, జెలఁగి చెక్కిలి గోరఁ జీరె నోయమ్మ
మోము మోమునఁ జేర్చి ముద్దిడె నవము, చేమోవి పలుగంటి చేసెనోయమ్మ
అలుగు కుంకుమ గంధ మలఁదెద ననుచు, వలుదగుబ్బలు కేలఁ బట్టెనోయమ్మ
కనకాంగి కౌఁగిటఁ గదియించుననుచు, నొకర - - - - - - -
కలికంటి విజయరాఘవుఁడె నే ననుచుఁ, బలికి మిగుల శృంగారపు ననుఁ జేర్చి
కంతుకేళిని మానె నాఁ డేదీని, నంతలో మేల్కొంటినమ్మ వాల్గంటి.

వా. అని మాలతియు నిట్లనుచున్నది

కేదారగౌళ - అట - పల్లవి.

ఏమని తెల్పుదు నేఁటి సుదినము, శ్రీమంతుఁడు నావిభుఁడేఁ గడు సచ్చరించినాఁడు.
మన్నారుదాసుండు మా యింటి కేతెంచఁగాఁ, గన్నారనన్ను పిల్చి కౌఁగిటఁ జేర్చి
చిన్నని మోవాని తేనెఁ గ్రోలి, సన్నుజాజులు మెట్టి చాల లాలించినది. ౧
కలలోన విజయరాఘవశౌరి నను జేరి, కలకంఠి నన్ను గారవింపుచును
కలపంబు నెమ్మేనఁ గలయంగ నలఁది, మొలక చన్నుల మీఁద నెలవంకలుంచినది.
అంతటఁ గానట్టి రఘునాథనందనుఁడు, చెంతకు రమ్మని చెక్కిలి నొక్కి
పంతము మీఱంగ - - - - - - - - - నెంచినది. ౨

వా. అని పలికిన కలికిపలుకులు విని మాయావతితో విలాసవతి యిట్లనుచున్నది.

ఘంటారవము - ఆది - పల్లవి. [గాఁ డంటవే.౧

హెచ్చరికఁ గోరితివి యెలనాఁగ నీవు అచ్యుత విజయరాఘవుఁ డౌరకొంచె
ఆటపాటలచేత నంగచందముల, మాటలఁ దేలించు మగువ లుండఁగను.
నాటిలేనట్టి యానాగ్వభామిని గోర, బోటిరో యిది నీకు బుద్ధిగాదమ్మ. ౨
తల్లి మగంగుదాసవు తంత్రి మూర్ఖన్యంబు, చెల్లఁబో తొఁబుట్టు చేకత్తె కాఁడు
ఎల్లబంధువులకు నెన్నికై యుండదు, చెల్లె గానమాటలాడఁ జెల్లునా నీకు ౩
కలుములగలదానవు కోరి విజయరాఘవుండే, యలుకఁ బెండ్లాడితే నెన్నికోఁగాని
బలికుముందుగానున మొపలుకరించితే, జాలిజాకి యదినిగుణఁ జూకఁగానఁటవే

వా. అనిన విని యాయింతి యాఁ గాంభీర్యముతో యేమనుచున్నది.

ద. హెచ్చుగా నామీఁద మచ్చిక గలిగిన నెచ్చెలుల్ వినరింప నీకన్న నెవరే.౧
పరులచిత్తంబులు బాగుగాఁ దెలియును నెరజాణమాటాడ నేర్తువే నీవు. ౨
ఎంతకార్యంబైన నింతలో నీవు చింతసేయక నీవు చేకూర్తు గనవె. ౩
నెనరుతో నెప్పుడు నిను నమ్మువారల యెనలేనికంతంబు లీడేర్తు గనవె. ౪
నీవంటి చెలిగల్గ నీవలోచన యేమి నాకోర్కె లీడేఱుటనుక. ౫

వా అనిన విని యాకుటిలకుంతల యఘటనఘటనాచాతుర్యధుర్య గనుక యాకనకాంగి మనోరథానుసారిగా నేమనుచున్నది

కన్నడరాగము - అట తాళము.

నావంటి చెలియుండ నోవాలుగంటి, యేమంత లేలనే యో పంతదానా. ౧
తలంచినతలంపు తెలిపితే యాఁగనుక, సలరాజు నైన నీబంటుఁ జేసెను. ౨

సారంగరాగము - ఆది తాళము.

వాలుగంటి బయలుపందిలిఁ బెట్టకుదు, గాలిమూటగట్టకుదుఁ గలంకనికేల
ఎటువంటిదొరనైన నేపెలెనంటు, చిటుకుమునఁ దెంచాను నేర్పుచే నే ॥

వా అని సంభావించిన సుందరాననుం జూచి యాయిందుముఖి తొందఁబడక ముందుగా సంభాషింప నేమనుచున్నది.

కేదారరాగము - అట తాళము.

నీవంతదాననని యేమంత దెలియుదు, నో వెలంది నామనవి నాదరిసేయవే.౧
నానాయకునితో నను మన్నింపఁ బ్రార్థితివేని, సుగానాయకుని మాన సమరతనేనీదాన.
మహమ్మ నీతనువు నీసంపదలను, నీపామ్మగా నెంచు నెంతె మమ్మింకను ౩
వా. అనిపించిన నాచంచలాక్షి యగ్గలికనికా స్వామి - - - వర్తించిన
యనంతరకథాసంవిధానం బెట్టువలెను.

దరువు, సావేరిరాగము - రూపకతాళము.

పాదగమనని జుదగమన స్వామిదాసియపాదవింతె
పాదపద్మనడదుగమన స్వామిద్రోహరగండబిరుద ।
పాదాలంకారచెలువ దేవేంద్ర దృష్టిముఖ్యసాధాన
పాదావధానయనుచుఁ గటికగమికాఁడువచ్చె ॥

వా. ఈరీతివచ్చిన చేరునకాఁడు తనవెంట నెట్టుకొనివచ్చిన కట్టికవారినిం జూచి యేమనుచున్నాఁడు.

కటికచేరునకానిమాట.— ।

యెవంద్రా వోరి మనవాండ్లు యేలినవారు కోవిలకు నామతిరుతానకు వేంచ్చేస్తావుండారు తోలంగించ్చరావోరి । లేరయూ వోయి లేరయూ. యొయెయెయరావోరి । అల్లా బొంపననాంచ్చి తోయరా! ఆముసుంగువాణ్ని లేపరా హోహోహో సామిపరాకు పరాకు। పరాకు దొరలు పరాకు। రాజులుపరాకు।విద్వాంసులుపరాకు । పరాకుసామి

వా. అని బరాబరి సేయుచున్నసమయంబున నన్నరనాథుండు మన్ననారుసన్నిధికి నేసుంబున నామతీర్థంబునకు వచ్చెనఁట యెటువలెను.

దరువు, ఆహిరి - ఆదితాళము.

ఎలమి మన్నారుదాసుం డింతులు గొలువంగాఁ। జెలువ మన్ననారు చెంగటికివచ్చె॥

వా ఇవ్విధంబున వచ్చిన యవ్విభుం డచ్చట నెమ్మనెచ్చు నవరత్నసింహాసనంబునఁ జెంగమలాంబికచెంగటం జెలంగి నిరునంకలఁ బొంకంబుగా గుణ్యశీలసత్యభామలు కొలువుసేయఁ గన్నులపండు వగుచుఁ దనసన్నిధిసేసి పెన్నిధివలెఁ గొలువున్న మన్ననారుల సేవించి సాష్టాంగదండప్రణామంబులు గావించి యాచెంగట రంగుమీఱ నొద్దిక గావించిన బంగారుగద్దియమీఁద శతక్రతు శ్రీనివాసతాతయాచార్యశేఖరు లగ్రభాగంబునం గూర్చుండఁ బద్మాసనాసీనుండై యమ్మహామహులుపదేశక్రమంబున శుద్ధాదమునం బొసఁగె యందుఁ గొంద ఱాచార్యశిఖామణులు దివ్యప్రబంధంబులును గొందఱు భాగవతాదిబహుపురాణంబులు వినికిసేయుచుండ నాకర్ణింపుచు శ్రీవైష్ణవోర్ధ్వపుండ్రంబులు ధరియింపుచు నయ్యాచార్యవర్యుండు ప్రశస్తంబగు తిరుశ్రీహస్తంబునం బ్రసాదించు మన్నారుదాసనామముద్ర ఛత్రంబుగా వక్షఃస్థలంబున ధరియింపుచు యజ్ఞోపవీతంబు మీఱఁ గావించిన రత్నమయం బగుజప

సరంబు చేఁబూని యష్టాక్షరీమంత్రజపంబు నలరాజగోపాలమంత్రజపంబు గావించి నిత్యదానంబు లొనర్చి తిరుశిరగోపంబులకుఁ దిరువారాధనంబు సేసి తదనంతరంబున ముదంబున మన్నారుసన్నిధి నిలిచి సంతసంబున నింతులొసంగు చెంగల్వసరంబులను సేవంతులను నింపులునింపు చంపకకుసుమంబులను జాజులఁ గెందమ్ములను జెలువుమీఱు శ్రీతులసీదళంబులను సహస్రనామంబుల నర్చనంబు గావించి ధూపదీపనైవేద్యతాంబూల సమర్పణంబు సేయించి యారాజవదనలుం దానును నీరాజనంబు లొసంగి ధ్వజవ్యజనాతపత్ర చామరదర్పణధారణ ప్రముఖంబు లగు సకలోపచారంబులుం గావించి వచనకుసుమార్చనలుగాఁ దాము విన్నవించిన విన్నపంబులు వినుపించుచు సన్నుతించి సన్నిధివా రొసంగు తీర్థప్రసాదంబులం గైకొని యయ్యింతులుం దాను నాగోపాలున కభిముఖుండై వచ్చి యచ్చటమెచ్చుగా నూత్నంబులగురత్నకంబళంబులయందు నొద్దియగు రతనంపుగద్దియమీఁద నిండువేడుకతోడం గూర్చుండి చెలువుమీఱఁ గొలువుసింగారంబై యయ్యాచార్యవర్యు లగ్రభాగంబున కలంకారంబుగా వేంచేసి యున్నయవసరంబునఁ గవులు విద్వాంసులు విద్వత్కవులును వచ్చిరఁట యెటువలెను.

దరువు, తోడి - ఆదితాళము.

నీలాలపోఁగులు నీర్కావిదోవతులు, మేలుకుళ్లాయలు మిసిమిదావళులు। శాలునల్ తలపాగలు చలువఱచట్టలు, చాలమెఱయు విద్వత్కవులు సముఖానకు వచ్చిరి॥

వా. ఆసమయంబున గొల్లలచేరునకాఁడైన మల్లుగాఁడు వెఱ్ఱిగొల్లగనుక గఱ్ఱునఁ దేఁచుచుఁ జిఱ్ఱుబుసుచుఁ జేరువనున్నతిమగొల్లలంజూచి యేమనుచున్నాఁడు.

గొల్లచేరునకాఁడేమనుచున్నాఁడు:—

అదోంద్రా వాకిట సందడి, మణమణా యెంద్ది, మిణమిణా యెంద్ది, మరమరా యెంద్ది, మిరమిరా యెంది, వెయివెయరావోరి, వోరివోరె చినమల్లుగ, వోరె వోరిపాప, వోరెవోరె చినసూర, వోరెవోరె పెదబొమ్మ, వోరెవోరె చినబొమ్మ, యీడకూళికాడేవాండు తవుడో అంట్గావుంట్టె నువ్వా, వోరెవోరెకూడు దిని నస్తివంట్టరా, కూరాకేమిరా ॥ ౧ ॥

మఱొకగొల్లమాట:—వోరెకూరాకె। అల్లబాంపనవాండు సొరకాయగానుగబిండ్డిన్ని యిచ్చెరా ॥ ౨ ॥

మొదటి గొల్ల అడిగేది:—వోరె యే బాంపనవాండ్రా ॥ 3 ॥

మఱొకగొల్లమాట:—వొరి అల్లబక్కలావాటివాండు, పొట్టిపొడు గాటివాండు, వొకకన్నువ్రూనం వొకకన్ను తెలియదు, చెవిటివాండు, కాలు కుంట్టుతా వచ్చునే నిమ్మపండ్లువలె నల్లనిబొంపండు వాండురా ॥ ౪ ॥

మునుపటిగొల్లమాట:—వొరివొరి ఆబాపణ్ని యేల వాకిలి విడిస్తివిరా, వానిచేత నేమైనా పరకాలు నాచుకొంట్టివో. దివాళికి గూకా, పొంగటికి గూకా, వుగాదికి గూకా, తలమూయ పాంతా, ఆముచ్చుబొంపందు రాని కొల్లె యిర్గొట్టగాని ॥ ౫ ॥

వొరివొరి చినబొమ్ము యీాష యేంట్టిరా గుంపు ॥ ౬ ॥

మఱొకండు:—వొరి వీండ్లె విద్యానస్తులురా ॥ ౭ ॥

మునుపటివాఁడు:—వొరి నిత్యాపస్తులా, అయితే నామీాంద వొకపదం వింట్రాం

౮. కూనలమ్మపెద్దకొడుకు గొల్లమల్లుగాండు, బోనపుటికి యిరుచుక తినేరా పోతరాజనలెను.

మాట:—వొరి చినమల్లుగ అల్లవాండె మద్దెల కొరుకుతావుండ్డాండె తమ అబ్బడితరమా ॥ ౯ ॥

వొరి వొరి అల్లవాండు నాగసరం మింగ్గుతా వుండ్డాండు గొంత్తున బడేనేమొా చూడరా ॥ ౧౦ ॥

వొరి అల్లవాం డెంద్దిరా అబక చాతం బట్టికిని వచ్చివుండ్డాండు ॥ ౧౧ ॥

వేఱొకనిమాట:—వొరి అది అబక కాదురా. తంబ్బురంటరా ॥ ౧౨ ॥

అమ్మతోడు తంబురా అది అట్లాం కెప్పకా తంబూరా ॥ ౧౩ ॥

వొరి వొరి అడెందిరా గణం మణం గణం మణం అనేది ॥ ౧౪ ॥

వేఱొకనిమాట:—వొరి అది తాళం రా ॥ ౧౫ ॥

యేమి అది తాళమా, అంద్కు మేము తాళం ॥ ౧౬ ॥

వొరి వొరి ఆమద్దెలలోనుండ్డి మాట్లాడువాం డెంద్రా ॥ ౧౭ ॥

వొరి ఆమాట్లాడు వాండ్లు వాళ్లుదా ॥ ౧౮ ॥

విద్వాంసుం డాడేమాట:—వొరి మల్లుగ, యేలినవారు కొలువై వున్నారు, మంచిసమయం దాన మడుక్కునేము విడువరా ॥ ౧౯ ॥

గొల్లమాట:—వోరి నీకు దాన మియ్యకుంట్టె నేమి మరొక బొంపండి కిచ్చేరు పోరా ॥ ౨౦ ॥

అట్లా యేల అనేవురా నీకు అమావాస్యనాడు కూడు వేశేను గాని విడువరా ॥ ౨౧ ॥

గొల్లమాట:—అయ్యా మీరు బాంపలేనా మాయింట్లో కూడు దినరో ॥ ౨౨ ॥

విద్వాంసునిమాట:—వోయి మేము బాంపలముగాదవవోయి మీయింట్లో కూడు దిండ్డుమా ॥ ౨౩ ॥

గొల్లమాట:—అట్లాం జెప్పవోయి, అయితే వోరె వోరె యీపట్టె నామాలబష్ణనుయ్యను విజునరా వోరె, అల్ల జుట్టువాండు వుండ్డాండె వాండు మాయీవాది బాపలకొడుకు, కర్రలు యేశి యిరికించ్చి నడ్డి యిరగ వడ్డించ్చరా వోరి ॥ ౨౪ ॥

వా. అనిన విని వారి పాగుష్యంబులు విన లేక కాలుష్యంబున దొమ్మిసేసి యొమ్ముగా నిలిచి దుముదారుగా నడచి యాగొల్లం బడద్రోసి విచ్చన విడిగా వచ్చిరంట యొటు వలెను.

వా ఇవ్విధంబున వచ్చియచ్యుతవిజయరాఘవధరాధినాథుని చెంగటంగూర్చుండి మంగళాశాసనంబు సేసిరంట యొటువలెను.

మంగళానిభవంతు అంగజసగూప! అఖండిత ప్రతాపోస్తు చండకర తేజ! దీర్ఘాయురస్తుతే దీనమందార.

వా. అని నానా ప్రభంగులుగా విద్యాప్రసంగంబు నడపించిరంట యొటువలెను.

శ్లో ఔదార్య మంగనృపభంగ విధానధుర్యం
శౌర్యంచ ధైర్యమపి శౌర్యఫలాలనీయమ్
రూపం చ పంచశరవీరవిలోభనీయం
యస్యాస్త్యహో విజయరాఘవసార్వభౌమ ॥

చూర్ణిక. అయం కిల సకలమహీపాలముకుటోపలాలితచరణకమలయుగళో వీప్సేవ విశ్వవిశ్వంభరస్య, విభాషేవ భాషాపతే రనువాదఇవ రఘునాథస్య సంవాదఇవ సంవరణస్య ప్రవాదఇవ భార్గవస్య ప్రతిచ్ఛంద ఇవ హరిశ్చంద్రస్య ప్రత్యాదేశఇవభరతస్య ప్రతిబింబమివ చంద్రబింబస్య మూర్తిభేద ఇవ కార్తవీర్యస్య వికల్ప ఇవ కల్పపాదపస్య ద్విరుక్తి రివ దిలీపస్య పునరుక్తి రివ పురూరవసో విరాజమానో, నకేవలం చంద్రఇవ శీతలః తపనఇవ ప్రతాపశీలో, నకేవల మింద్రఇవ భోగీ త్యాగీచ ధనదఇవ, నకేవల మనుకూలో రామఇవ కృష్ణఇవ దక్షిణనాయకోపి, ఇందురివ కువలయానంద

కరో నందకరంజిత పరితోషితగోపాలః, సంగీతసరస్వతి, సాహితీభోజ, సంగ్రా
మగాంగేయో వితరణజితరాధేయో విలాసినీజనమోహనరూపధేయో విజ
యసారథిభాగధేయో విజయరాఘవనామధేయో రాజాయ మధివసతి
రాజధానీమ్.

చూళిక — ఖుసుళవిళోఛణ మఘణే। యాఘకరఘుణ ధౌవ్వసాధసా యేసో
భాహాభళభళపద్దో । ఆరవికారయ వియయరాఘవో వియయా ॥ ౧ ॥

అపభ్రంశము — పుణుకావిగోడితుంహే । పట్టాణ మణేణ్ణ రూపు అసమాణు
తాయియ నిబ్భరవిరహా । స్పహావు మణ్ణారుదాసు భూపాళు ॥ ౨ ॥

ప్రాకృతము — భద్దం దేయు పుణేతుమా చంపయ గణ్ణప్ప యోసంచాళో
హారిద్దణంయితసజ్జవా సుందిరహిమా గాయు రాయగోపాళో ॥ ౩ ॥

పైశాచి — రాజజ్యో గుససంతో బహ్మనహచ్చానపూళసద్దసుమాదానో
నార్యవెన్ను సమానో ళోకపిళోకస్స పున్ననిసుచందో ॥ ౪ ॥

శౌరసేని — విదసియసో నత్థిదిసో । జయయి సుమహ్గణ్ణిదోయేసో
కణ్ణపనభత్తి సీళో సుణ్ణారుదాసో మహీపాళో ॥ ౫ ॥

మాగధ — పుశుప్పశరాశస శిరిశే సూవేణ హారియ్య మహిమాయే
దాణేహిం రాహేయే వియయయి గహులాహశామిసంతానే ॥ ౬ ॥

దేశి — తివాలుపణకర్తారు తుసుం ధణేసుదాతారు గాణబయకారు
సమరహాళబ్బళదునెదారు మహోదారు మన్నారు ॥ ౭ ॥

డిండిమము — కాంచిపల్లవాంగ్నకం । ప్రాంచదుచ్చస్తనద్వయం
కాచి దంబుజలోచనా । రఘునాథనందన నాథ తే తాల్వమ్ ॥ ౮ ॥

రూపకతాళము:—— చందనాచలకందరోదర మందమారుతబృందసోదర
సంధ్యకోవిదసంధ్య సద్రసతుందిలోచితకంఠకోజ్జ్వల ॥ ౯ ॥

వర్ణము — లలితస్వభావ కలితప్రభావ రిపుభంగకృతిచంగ రణరంగభీమ
దివప్రదానప్రదానప్రధావిప్రహర్షణోజ్జ్వలా విజయరాఘవ ధరాపురందరా

శ్లో. భునక్తు వసుధాతలం విజయరాఘవక్ష్మాపతిః
న్యసక్తు కవితాస్థితిం విజయరాఘవక్ష్మాపతిః
నయం ప్రజతు మానసం విజయరాఘవక్ష్మాపతి
శ్రియం భజతు సర్వదా విజయరాఘవక్ష్మాపతిః ॥ ౧౧ ॥

శ్రియం భజతు సర్వదే త్యత్ర లిఙ్ లోట్ తస్యప్రత్యయానాం విధా
యకత్వాత్ సార్వైశ్వర్యసిద్ధతయా పునర్విధానం కథం సిద్ధసాధకత్వాత్। విధే
రజ్ఞాతజ్ఞాపకత్వాత్.

కిముచ్యతే హో భునక్తు వసుధాతల మిత్యత్ర "ఐంద్రంపదం భూమిగతో నభుంక్తే" ఇతిరఘువంశప్రయోగానుసారేణ ఆత్మనేపదే ప్రయోక్తవ్యే కథం పరస్మైపదప్రయోగః.

అత్రేవ ముత్తరం భుజోనవన యితి సూత్రానుసారేణ అనవనార్థే త్వాత్మనేపదవిధానా న్నాయ మాక్షేపః।నచ వాచ్యం। తర్హి తత్ర కాగతిరితి। అత్ర అనుభుంక్తే అనుభవతీత్యర్థః తథాచ న దోషః.

మాట:—అవునోయి యెషువంటి భ్రాంత్తుం డయినా యిషువలె భ్రమసు కొనునా। భుజిధాతువుకు అనుభవ మర్థ మని యెషువలె చెప్పచున్నావోయి ॥ ౧ ॥

వజ్రశుంఠ మల్లుభట్టిగాండు యేమోయి అనే అట్టు ఆయనా నాబ్రదుకు॥ యిషువంటి బ్రహ్మహత్యబ్రహ్మ కొడుకును యేమోయి అనవచ్చునా

వోరి నీవలె వృషభయుతో బట్టి ప్రాయశ్చిత్తం చేసుకోకవుంటి నమరా ॥ 3 ॥

వోరీ నీవు పుట్టి మూం డాయిత్తారాలు లేనిన్నటి సుమపనవు।నావంట్టి యోగ్యుణ్ని జూచి యేమి వదరేవురా శునకం వలె। పాదరక్షలు తీసి రెండు ప్రహరింత్తుమో ॥ ర ॥

వోరి వృద్ధగార్దభమా। నోరుగల దంచున్ను నెత్తినోరు బెట్టుక కూయ వచ్చినాండవు। కపోలతాడనం శేతునో।త్వమేవ గార్దభః ॥ ౧ ॥ త్వమేవ శునకః॥ ౨ ॥ త్వమేవ సూకరః ॥ 3 ॥

వా.అనిన విని నృపాలుం డే మనుచున్నాఁడు.

నాయనిమాట:—తాళరోయి యేలకూశేరు.

విద్వాంసుఁడు:—పః పః ప పరాకా। రాంరారాముని కి సిసిసిసీత యేంగావలెను

నాయనిమాట:—భళానోయి మంచ్చాక్షేపం।యేమి అంచ్చున్ను వుంటిమి యిటువంట్టి యెత్వమా నీవు.

వా. అని యొకనిం జూచి చేసన్న చేయఁగా నే మనుచున్నాఁడు.

మాట:—ఔ కుంభకర్ణునికి భీమసేనుండు యేంగావలె.

పాః పాః పాః పాః ప్రప్రప్రప్రతిబంధి పట్టుచున్నాండవు.

⊸ లయగ్రాహి. ⊸

భావమున నిన్నుఁ గులదైవతముగాఁదలఁచి సేవయొనరించు విబుధావళికి నెల్లన్
శ్రీవిజయులాభములు భూవిదితకీర్తులును దేవపతిభోగమును ధీవిభవముల్ దం

తావళసమాహములుతావులతురంగములుకానలయుగ్రానుములు వేనగలసొమ్ము
లీవిగడుఁగల్లుధరణీవలయమునందు నవురావిజయురాఘవ మహీవరనరేణ్యా॥౧॥
తావిజగజంపుసిగపూవులసరుల్తళుకు మోవిపలుగెంపుబుగసావలునసొంపు
లీవిదులకింపనొకతావి చురుకున్నరుతు మావుపయినెక్కి పురిలోవెడలిరాఁగా
నీవగలుచూచిచెలి రేవగలుఁజొక్కుచునుబూవుజముదాడిదొంహావళికిఁజిక్కె
న్నావెలఁదినేలుకొనరావలదె నీవునయతో విజయరాఘవ మహీనరవరాకా-

క. భూతలమున శిబికర్ణులు, దాతలనే సుద్ది నున్ననబ్బఱ నిన్నుం
చేతఁజ పదాన్యుఁ డెవ్వఁడు, రా తంజావూరివిజయరాఘనృపతీ.

వా. అని యీవిధంబున నానావిధలౌకికవైదికప్రసంగంబులు నడచుచున్న సమ
యంబునఁ బదిమిత్తేఁడు గడియ లయిగు మనెనఁట యొటునలెను.

నాయనిమాట:—ఘడియ లడగరా.

అణ్ణాగళుమాట:—ఘడియారం ఘడియారం.

వా. ఆసమయంబున గడియారమువాఁడు వచ్చి గడియలు విన్నవించెనఁట యొటు
నలెను.

శ్రీరాజగోపాలస్సహాయః। ఘడియలు యిరువయి.

వా. అనిన విని యవనీశ్వరుండు దిగ్గున లేచి యగ్గలిక మీఱ మన్ననారుల సన్నిధిఁ
జేరి సన్నుతిచేసి పల్లవాధరలు గొలువఁ బల్లకి యెక్కి యుల్లంబు రంజిల్ల
మెల్లమెల్లనె భేరీమృదంగపణవపటహముఖవాద్యకాహళదుక్కాది వాద్యధ్వ
నులు దిక్కులనిండఁ బిక్కటిల్ల వందంబుగ వందిమాగధబృందవార్తా
ద్యానవద్య గద్యపద్యాలాపంబులును భూనభోంతరాళంబుల బోరుకలంగ
రాజాధిరాజులు కైజీతంపుపౌజులు నెన్నందగు మన్నదొరలు నసమానుల
సమానసాహసంబున మీరుహాసమువారును నద్వంద్వులగు విద్వత్కవులును
జాణలగుగాణలును ప్రవీణు లగు వైణికులును నటచేటపీఠమర్దవిదూషకులుఁ
గొలువ నగరప్రవేశంబు నటించిన సమయంబున విలాసవతి వచ్చెనఁట
యొటునలెను.

దరువు, సైంధవి - ఆదితాళము.

గజనిమ్మపండు చేకానుక పూని విజయరాఘవునిజేర విలాసవతి వచ్చె.

వా. ఈవిధాన వచ్చినవిలాసవతి దగ్గఱ నున్న యొకానొక హెగ్గడినిం జూచి
యేమనుచున్నది.

విలాసవతిమాట - ఓయక్క మీయేలినవారిసమయ మేమక్క, విలాసవతి వచ్చె
నని విన్నపం శేయునక్క.

వా.అనిన విని యగ్గలిక మీఱ హెగ్గడికత్తె యేలినసామితో నేమనుచున్నది.

హెగ్గడికత్తెమాట - ఓసామి యెవరో విలాసవతి యట వచ్చినానని విన్నపం
శేయుమనె.

వా.అనిన విని యానీశ్వరుం డేమనుచున్నాఁడు.

నాయనిమాట--అవును మంచిదే పిలువవే

వా అనిన విని హెగ్గడికత్తె యే మనుచున్నది

హెగ్గడికత్తెమాట - రావే విలాసవతి యేలినవారు పిలిచేరు.

వా అనిన విని వారిజాక్షి చేరవచ్చి యే మనుచున్నది.

విలాసవతి — మొక్కెను మొక్కెనయా చక్కని మన్నారుదాస.

వా.అని యాగజగామిని విజయరాఘవధీరునికి గజనిమ్మపండ్లు కానుక యిచ్చిన
నామేటి యాంబోఁటినిం జూచి యే మనుచున్నాఁడు.

దరువు—ఎవరింపఁగా వచ్చితి వెవ్వరిదానవు, జవరాల తెలుపవె జాగు సేయకను॥
నినుజూచినంత నెమ్మనము చల్లనయ్యాసె, వనజలోచన నీవువచ్చినపని యేమి॥ ౨॥
రాకేందువదన నీరాకమాకొక మేలు, చేకూర్పవచ్చిన చెలువునఁదోఁచె ॥ 3 ॥

వా అనిన విని యానవఁబోణి యే మనుచున్నది.

విలాసవతి చదివే పద్యం.

సీ. శ్రీరాజగోపాల శౌరి చెంగమ్మయు గరుడవాహన మెక్కి కదలిరాఁగ
రాజచంద్రునిపుత్రి నాడబింబానన యుల్లకాంతిమతి నూరిచి యప్పుడు మిమ్ము
నారాత్రి కలలోన నక్కఱమీఱంగఁ గలసినయట్లుండఁ గలఁగి మిగుల
విరహంబుచే సొక్కి మనుని కాఁకకుఁ బ్రుక్కి మనను నీపైఁ జిక్కి మమత హెచ్చఁ
బ్రాణపదమ్మన నమ్ముఁబిల్చి పద్మగంధనామికిని దెల్పుమనుచును నగఁబనిచెఁ
గాంతిమతి చెలువంబు నేఘనతమీఱ, విజయరాఘవ శౌర్యేశ వేశ్య వినుము.

వా.అని వెండియు నాచేరంపడంతుక యామండలాధిపునితో నేమనుచున్నది.

విలాసవతి చదివేద్విపద

అయింతి మగువంటి యమ్మంబంతి, కాయజుచికటారి కలికి మిటారి
ఘనవేణి వేశి పంకజమృదుపాణి, విమతికెక్కిన మొల్లవిరిఁబోఁడి యల్ల
కమలాక్షిపాలిండ్లు గజనిమ్మపండ్లు, విమలాంగికరములు విరులసరములు
కలకంఠికళము చొక్కపుశంఖములము, చెలువకర్ణంబులు శ్రీనద్మములగు

హరిణాక్షి కెమ్మోవి యమృతంపు నీవి, తొలుకేపల్కు చిలుక సందడమ్ముల నను
వామాక్షి ముక్కు సంపంగి మొగ్గనిక్క, భామిని నేత్రముల్ పద్మపత్రములు
కలికి కన్బొమలు నంగజు వింటి [illegible] లు, రాజనేత్రా ముఖంబు చంద్రసమంబు
[illegible] యొయ్యాలి ముంగురుల్ తుమ్మెదలు, వయ్యారి నవ విలాస [illegible] పొగడ
దామునే జేయుణ తనుకాంతి చేత, హేమసౌందర్యంబు నెపుడు జయింపు
గలకలికి యూ[illegible] ప్రకాశంబు [illegible], [illegible] సంభావనంబు [illegible]
గిరిరాజగామిని [illegible], హరిణవిలోకనంబు [illegible]
గలికి నెమ్మదుటి చక్కదనంబు చేత, [illegible] రేఖ [illegible]
[illegible] నాసిక తిలోత్తమ [illegible] గాంగ, [illegible] చేత సుకేశి [illegible] వహించు
[illegible]
[illegible] వదివంగి నేన్ను
[illegible] నేన్ను
[illegible] నేర్చు
నెంది నాటకములు [illegible], [illegible] కేళికల్ వినుపింప నేన్ను
[illegible] నేన్ను
[illegible] నేన్ను
వా॥ అని [illegible]

[illegible]

[illegible] ॥౧॥
[illegible] ॥౨॥
[illegible] ॥౩॥
[illegible] ॥౪॥
వా॥ అని [illegible]

[illegible]

క. [illegible] యింతులు గలరే
చెలునకు నీవె తగుదువు, [illegible] నాయింప [illegible] సరేంద్రా.

వా॥ అనిన విని [illegible] యగువిలా
సవతినిం జూచి యే మనుచున్నాఁడు.

నాయకుండు చదవే ద్విపద.

చెలువ మన్నానుచు [illegible], [illegible] దేజీ [illegible] రాఁగ
సేవింపు మను [illegible], సౌవర్ణ [illegible] సౌధంబునందుఁ

బ్రతిలేని రతనంపుబ్రతిమన మించు, నతివ నొక్కతెఁ జూచి యచ్చెరువంది
యేరాజకన్యయొ యీరాజవదన, యేరారయొయ్యారమయ్యారె యనుచుఁ
జాల నామదిలోన సంతసం బంది, బాలికామణిపయి బాళి దలిర్పఁ
బరఁగుగోపాలుని ఫాల్గునోత్సవము, నెఱవేర్చి తగువారి నెమ్మితోఁ బనిచి
యింతినిం బెండ్లాడ నేఁగోరియుంటి, నింతలో వచ్చితి విందీవరాక్షి
యిద్దతికోరికె లీడేత్తె ననుచు, ముద్దియతోఁ దెల్పు మోదంబుమీఱ.

వా. అని యాభూభరణుం డాభరణాదుల బహూకరించి పంచినఁ జంచలాక్షి యే మనుచున్నది.

విలాసవతి చదివేపద్యము.

క. స్వామీ నీతోఁ దెల్పిన, యీమాటలు రాజచంద్రుఁ డెఱుఁగకయుండన్
నీమంత్రుల నట పంపుము, తామసమున కింకఁ దెలియ తాళదుసుమ్మీ.

వా. ఇవ్విధంబున నవ్విలాసవతి యన్నరనాథునితో విన్నవించి మగుడి వచ్చు సమయంబునఁ గాంతలమేలుబంతి యైనకాంతిమతి మకరకేతుకిరాత దురాసదశరాసనటంకార హుంకారంబు సైరంపలేక చంచరీకఝంకారంబు వారింపలేక కీరంబుల దాగి మీఱలేక ఘనడెందంబునం గందళించు కుందుఁ దీర్ప నేర్పరి గాక యీచందంబున నిందుకందర్పమందానిలాదుల దర్పంబునఁ గదా యని తన వీఁక విడువలేక కాఁకఁ బెట్టు రాకానిశాకరుని స్వకీయహృదంతరనిరంతరితనిశిత శరనికేతనుని మకరకేతనుని నిందించె నట యెటువలెను.

కాంభోజి రాగము - అటతాళము.

పగరెదనదేర వెన్నెలరాయ, పగరెద నదేర నీకు నే పగదాన నఁటరా।
బెదరించేవేమిరా విజయరాఘవేంద్రుని, ముదమునఁ దోడ్కొనియిదెచెలివచ్చీని॥
నామాటవినురా కల్వలరాయ, నామాటవినురా యోరినీకు మోమోట లేదా
రామాపాంచాలునిరఘునాథతనయుని, ప్రేమతో దోడ్కొనిరామయిదెవచ్చీని॥
చెనకేవదేరా వెన్నెలరాయ చెనకేవదేరా, నీవు నాపైఁ గినుక సేయుదురా
మనసిజాకారుని మన్నారుదాసుని, వనజాక్షి తోడ్కొని వచ్చీని యింతలో॥పగ॥

వా. అని సుతియు నేమనుచున్నది.

కవి. చెక్కిలి నొక్కుచుఁ జిన్నిచన్నులు చీరి పుక్కిట విడె మొసంగి బుజ్జగింపుచును
అక్కునఁ గదియించియంగజకేళిని నన్నుఁ గ్రక్కునఁ బైకొనరాకాఁకదీఱఁగను॥౧॥
ముచ్చట మీఱంగ మోవి యానుచును, దచ్చననగ బాలఁ దమి హెచ్చనిపుడు
అచ్యుతవిజయరాఘవ యాదరింపుచుఁ, బచ్చవిల్తుని కేళి బాన నన్నేలరా॥౨॥

వా. అని పలికి కాంతిమతి చెంతనున్న యింతులతో నేమని యాలోచన చేయుచున్నది.

ద. పంతములేపల్కేఁగాఁబలుమాఱుమనతోడఁగాంతునిదెచ్చునా కాంతయీవేళ దొరకునో దొరకదో తొయ్యలికిసముఖంబుదొరకినమనసిచ్చిదొరమాటలాడునా మచ్చరంబున నద్దినుగువలీమాటలు అచ్యుతవిజయరాఘవునాలకింపనిత్తురా॥

వా. అనిన విని వనజముఖితో సఖీసుణు లేమనుచున్నారు.

ద. తలిరుఁబోఁణి యింత తామసించినపుడె, చెలువనీతలఁపెల్లఁ జేకూడె నమ్మ॥౧॥ మంచియుపశ్రుతిమగుపరోవినవయ్యె నెంచినకార్యంబునిదిగో ఫలియించు॥౨॥

వా. ఆసమయంబున మన్నారుదాసభూపాలుని రూపరేఖావిశేషంబులు గనుంగొని యనవ్యజన్యజన్యావన్యధీనస్వాంత యైన కాంతిమతీకాంతకు సమాగమసంతోషంబు సూచించు ధీచమత్కృతిం గనుపట్టఁ జుట్టుఁగ్రేదునజోదు పట్టంపురాణియైన శోణాంభోరుహాక్షీరవాణి మురువుమీఱ నెఱుకతయై వచ్చెనఁట యెటువలెను.

ద. చెలువ మన్నారుదాసుపై వలపు నిలువలేక, కలవరింపుచునున్న కాంతిమతికిఁ। దలఁచినతలఁపెల్లఁ దార్కాణగాఁ దెల్ప,నల చెంగమ్మయెఱుక చెలువయై వచ్చె॥

ద. వచ్చె నెఱుకత హెచ్చుసొమ్ముల వన్నె మిన్నగ మెఱయఁగ, మెచ్చుగా నల కాంతిమతికిని మేలుగాగుఱి దెల్పుచు ॥౧॥

వా. ఇవ్విధంబున వచ్చిన చెంచుమించుఁబోఁడినిం జూచి నెచ్చెలి సంతసంబునఁ గాంతిమతికి నేమనుచున్నది.

చెలికత్తె చది వేద్వపద.

విను కాంతిమతి యొకవింత యీవేళ, మినుకుబంగరుచాయ మెఱయు నెమ్మేను నుప్పొణిము త్యాల పాబగుకమ్మలును, గప్పురా జిగిమించు కస్తురిబొట్టుఁ బలుచని చెక్కులు బటువుపాలిండ్లుఁ, జెలువైన కెంగేలఁ జెలఁగు బెత్తంబు జాఱుకొప్పున నొప్పు సంపంగిసరులు, హారముా వజ్రాలసందిదండలును బటువుముత్తియముల బన్నసరాలుఁ, గటిని ఘటించిన కనకాంబరంబు వికులచెండును నెమ్మిపింఛంబు మెఱయ,నురమున బురుకనిహారాయలుగాఁబూని తలఁపులోనర్థంబు తార్కాణగాఁగఁ,దెలుపు మటంచుఁ బ్రార్థింపఁగా జనులు ఎఱుకత యొక్కతె యిదె రాజవీధి, నొఱపుగా వచ్చుచు నున్నదో యమ్మ.

వా. అని విన్నవించిన వన్నెలాఁడినిం జూచి కాంతిమతి యేమనుచున్నది.

కాంతిమతిమాట — ఓవాలుగంటి యేమంచుమించుచుబోణి నాపాలవెలయు గోపాలునిపట్టంపురాణి యే చెప్పదు. ఇప్పుడు గ్రక్కున దోడితేవే.

వా. అని పలికిన గలికిపలుకులు విని యా వనజగంధి యెలుకతసరసకు మరలి మగలి వచ్చి యేమనుచున్నది

చెలికత్తెమాట — రావే యెలుకలమచ్చెకంటి మానవ్వాలి పిలిచీని.

వా. అనిన విని యాముద్దులాడి యచ్చటికి వచ్చి వంట నొటునిలెను.

వా. తనకడకు వచ్చిన తొయ్యలికలికిలాలాపను జూచి కాంతిమతి సంతసంబున నేమనుచున్నది

ద. సంపంగినూనెంటలో సొంపొందగ నేరెవరో, మగ పెంపొందు నీపాట్ల మేలు తేవలెనో।
కొమ్మ నిను జూచి తెంగన్ను తిలకించియున్న, నన్ను నీ వెవరన్న యానతీవమ్మ।
కొంగేల నీవిప్పుడు గిలింగు గొప్పంగు, చెంగోలున దోచె బంగారుతల్లి॥

వా. అనిన విని యేనాగవేణి తెలుపుగా దానెలయు నెవ్వు లే మని తెలుపుచున్నది.

ద. గాకాసిరాములు జీకాకు చేసిన, రాకొమ్మ మగనియింట రాజించియుంటి ॥౧॥
దుండి మేలుబండి పొందించి జెండాసిన, దుండగీనివీట మించుగానుంటి ॥౨॥
నెమ్మదిమక్కు సదారంకిగవ్వమారాకిపుడు, నెలయుచున్న గదానువీటనిపుడున్నాను॥

వా అనిన విని యన్నారీమణి మన్నారుదాసనాథుని యన్నాకస్మికంబున సంతరంగంబున సంతసంబంది భ్రూలతారాద్యనేకారాదులై చెలంగు నాంగికానుభావంబులును శృంగారసూచకంబు లైన వాచికానుభావంబులును వనరం దనచెంతనున్న యుంకువలం జూచి చిలుకవ్వు నవ్వ యగ్గలం బౌనసిగ్గుపడం గించిదవనతవదనయైన చంచలాక్షిని జూచి యేమంచుమించుచుబోణి యేమనుచున్నది.

ఎలుకతమాట — యెమ్మఖాము గెమ్మఖాము గెమ్మఖాముగ దుండి, నీవు తలంచిన తలంపు నీవు తలంచినతలంపు నిజముగా చెప్పనే నిజముగా చెప్పనే, నిక్కముగా చెప్పనే, తార్కాణగా చెప్పనే, తార్కాణగా చెప్పనే, దుండి, అమ్మాయమ్మ అమ్మాయమ్మ ముగ్గురుకనికి మాబురుకనికి బువ్వ దేవే బువ్వ దేవే, అవ్వగుడిసూడ మొంటిలో ముత్యాలు దేవే ముత్యాలు దేవే, దుండీ

వా. అనియెలుకల మెలుంగుబోణి తనకిష్టాభీష్టదేవత నేమనికొనియాడుచున్నది.

ఎలుకతమాట — శ్రీరాజగోపాల, దొరకానాథ, బంగారుమన్న, శెంగమలేండా, శెండలంకారం, నందునరాపది, నల్లనిదేవర, గొల్లలసామి, చంపకవనవాస,

సంపంగిరాయ, విజయరాఘవనరేశ, విజయసహాయ, నీవే నేనయి, నాతలం
పున నిలిచి, యాకలికి తలంచినతలంపు, నిజముగా, బలుకనయ్య, నిక్కముగా
బలుకనయ్య, తార్కాణగా బలుకనయ్య.

వా. అని యెఱుకలబుట్ట చేపట్టి రాజచంద్రునిపట్టి చేపట్టి యేమనుచున్నది

అమ్మాయమ్మ, అమ్మాయమ్మ సెయిసూపు సెయిసూపు సెయిసూపవే
దండి, దనముగల శెయ్య, దాన్యము గలశెయ్య, బంగరు శెయ్య, భాగ్య
ముల శెయ్య దండి, అటునిటు సూడక నేసెప్పుగుఱి వ్రాంకోని వినవే ఘ్రాంకోని
వినవే దండి, [illegible], కడుపంటి [illegible], కంటెంటి [illegible] సొంటి
రెండే నొంటు.

వా. అని మఱియు నేమనుచున్నది

ద. ముదిగాక్రి హేమ[illegible] యేమి చెప్పవే॥
[illegible]॥

యెఱుకతమాట — అమ్మాయమ్మ, అతం [illegible] అడిగేనే, అతం
దేవి[illegible] అడిగనే, అయితే [illegible] వినవే దండీ.

ద. జనియించి [illegible] వాఁడు॥
[illegible] వాఁడు॥
[illegible] వాఁడు॥3॥
[illegible] వాఁడు।
[illegible] వాఁడు।
[illegible] నచ్చినే।

వా. అని పలికి యాకలికి చిలుకలకొలికి [illegible] ఱెండు యొయ్యారు
గారవించేందిర [illegible]
సోల్లాసవతి యగు విలాసవతి వచ్చి యేమనుచున్నది

కళ్యాణి రాగము - ఆదితాళము.

ఫలియించె నీకోర్కె భామరో నేఁడు, చెలువమన్నరుదాసుండు వలియఁ బెండ్లా [డునే.

వా. అని మఱియు నేమనుచున్నది.

కళ్యాణి రాగము - ఆదితాళము.

వినుచవిందాయె విజయరాఘవుని మాటలు,
మానవతిరో వినుము మనసు చల్లనాయెనే।

చక్కఁదనంబునకు సాటి యెవ్వరు లేరు, ప్రక్కకు వచ్చెను పణఁతి నగవనే లె
చెక్కిలి నొక్కి నేను జేరి చనవునఁ గూడి, అక్కఱతో నన్నాదరించెద ననె నే
కమ్మని మోవాని కౌఁగిట బిగియించి, కొమ్మవిరుల దువ్వి కొప్పు సవరించి।
ముమ్మడించిన ప్రేమతో ముద్దుఁ బెట్టి, యెమ్మెకాఁడు నిన్నెంతైన లాలించె ననె నే.

వా. అనిన విని కాంతిమతి యాయింతి నేమని యుపచరించుచున్నది.

కాంతిమతిచదివే ద్విపద.

నీవను తేప యోనెలఁత గల్గఁగను, నీవిరహాంబుధి నేనీఁదఁగంటి
వనిత నీవనెడు సర్వాంజనం బొదవఁ, దనప్రియుం డనెడు నిధానంబుఁ గంటి
లలన నీ నను కల్పలతిక గల్గఁగను, దలఁప నాదు మనోరథఫలంబు దొరకె
కలికి నీవనియెడి కలశాబ్ధిలహరి, గలుగ వాగమృతంబు గలిగె నాపాల
ఉచితోపకృతికిఁ బ్రత్యుపకృతి యొల్లు, రచియింప నేర్తునే రాజీవనయన
తనవద్దనుండెడు తరుణులలోన, నెనరైన నీవంటి నెచ్చెలి గలదె
ఇంకొకపారి నీ వీపల్కులెల్లఁ, గొంకక తెల్పవే కొమ్మ నాతోను
మన్నారుదాసుండు మన సిచ్చి నీవు, విన్నపించిన దెల్ల వినియెనా నేఁడు.

వా. అని నెచ్చెలితోడ ముచ్చటలాడుచు నచ్యుత విజయరాఘవసార్వభౌముని యాస్థజనాగమనంబుఁ బ్రతీక్షింపుచు వారిజాక్షి యున్నయనంతరకథాసం విధానం బెటువలెను.

కవివచనము పద్యము.

చ. ఎనయఁగ నవ్విలాసవతి యింపుగఁ బల్కినయట్టి పల్కుల
న్మనసున మాటిమాటికిని మానిని చెల్వమె ప్రేమనెంచుచుం
గనకవిధాంగి కాంతిమతి కన్నులఁ గట్టిన యట్టు లుండఁగా
మనసిజబాణనర్షములు మన్నరు దాసుఁడు నోర్వకిట్లనున్.

భైరవి రాగము - ఆదితాళము.

చాలా దయవాఁడనె నరగున నన్నేలుకోవే,
యేలనే యీ మోడి యెలనాఁగ నీకిపుడు ॥ ౧ ॥
చక్కని మోవి యొసంగి చవులఁ దేలించితే,
చొక్కమౌ మురువు ముత్యములు సుదతి యిచ్చెనే ॥ ౨ ॥
గారవంబున నన్నుఁ గౌఁగిటఁ జేర్చితే, నీరాజిదుప్పటి నెలఁత యిచ్చెనే ॥ ౩ ॥
పచ్చవిల్తుని కేళి బాగుగఁ జూపితే, పచ్చలపదకంబు భామ యిచ్చెనే ॥ ౪ ॥

వా. అని మఱియు నేమనుచున్నాఁడు.

ముఖారి - అటతాళము.

వన్నెలాఁడి నీమీఁదివలపు నిలుపలేనే, యెన్నరాని దయనేలవే మగువరో।
బొమ్మరమ్ముల వమ్ముఁజిమ్ము చన్నులముద్దు, గుమ్మనాతొమ్ము గుమ్మవే మగువరో॥
అలరువిల్తుని కేళి వెలయింపవే నన్ను, కలికి విజయరాఘవుండనే ॥

వా. అని మఱియు నే మనుచున్నాఁడు.

పదము - సావేరి రాగము - దరువు.

గద్దఱి చిలుకలు గద్దింపుచు వదరీని వద్దని పలుకవె ముద్దుగుమ్మ। యీ ప్రొద్దు నిద్దుర కంటికి రాదే॥

తుంటవింటి యొంటరి నావెంట నంటేని। కెమ్మోవిపంటిమొనకు నంటు సేయవే యోవాలుఁగంటి నీజంటఁబాసి యొంటినుండనే ॥

ప్రతిలేనిచిలుక పలుకులు పలుకవె నాతో నూ, రతిరాజసముండనైనట్టి రఘునాథతనయుండనే॥

కంజాక్షి చూడవె కరుణించి ననగుతోఁ, గంజపురము లేటి దానసూరుండనే॥

బంగారు గిన్నెలనంటి బటువైన పాలిండ్లు పొంగుచుఁ బాలింపవే పొలఁతి విజయరాఘవుఁడనే॥

హారువుగ నన్నేలు మలుకలేల నీసేవ మరునికేళి ననుంగూడవే మగువ నీదాసుండనే॥

వా. అని మఱియు నే మనుచున్నాఁడు.

కవి. చానరో నీదుచక్కఁదనం బెల్ల వీనులవిందుగా వినుచుఁ జొక్కితినే।
తేనెలుగులుకునీ తేటైన కెమ్మోవి, పానకము దయ సేయవే బాగు మీఱంగను.

వా. అని మఱియు నే మనుచున్నాఁడు. నాయందు చదివే పద్యం.

సీ. పలుమాఱు పిలిచినా పలుకక యున్నావు పంతమీ వేళనా పద్మగంధి
యెంత నే వేఁడినా యులుకుతోఁ జూచెవు సరస మీ వేళనా సన్నుతాంగి
చేరి నే మ్రొక్కినా చేయిఁదీయ వదేమి సవ్వళీ వేళనా పువ్వుఁబోఁడి
కదియు నేనచ్చినా కౌఁగిలింప వదేమి యలుక లీ వేళనా జలదవేణి
తగునె నీదాసుఁడను మను దయను నన్ను, సేవ సేయింపుమనో రాదె చెలియ నీవు
మఱుఁడు దండెత్తె నామీఁద మగువ నీదు, చరణపద్మంబులకు నిదే శరణుశరణు.

వా. అని మనుజవల్లభుం డుల్లంబునఁ గలంక మల్లడిగొన నల్లతాంతభల్ల నిశితశర పరంపరల సైరింపలేక విరహాం బోపలేక మెఱుంగుమాటఫుటంపు టారఁ గుమ్మైఁ జేరి దురనగహామోహాపారవశ్యంబున నుండుసమయంబున నాయం బుజాక్షులు తమలోఁ దాము సైఁగల నన్నల నే మనుచున్నారు.

సావేరి రాగము - అట - దరువు

ఎలనాఁగనారాడి తెరగా విభు మోహంబు, వెలఁదిరో నాచెలి నెంతనింతా యెవమ్మ॥
నలినాక్షి వింటివా నాగుణపలుకులు, అలివేణి వింటివమ్మా అందంబుగా నె॥౨॥
అందచందంబులు నాటపాటలు చేసి, సింహమధ్య సుందరన్న హెచ్చుటమ్మ ॥ ౩ ॥
ఇంతులు పొందునా నేలఁగనిచందాన, నెంతో యుఁక్తమా కాంతపై నుంచె ॥ ౪ ॥
వారు చేవారు తెలిసినివారు పని, వెలఁదియటునంటి నెటుకింటివమా యెందెన ॥ ౫ ॥
వా॥ ఆ సమయంబున మన్నారుదాసభూపుని వంగిటికిఁ జక్రధర చర్య లగు
శఠకోప శ్రీనివాస తాతయాచార్యస్వాములు విజయించి రట యెటులనెను.
ద. ముగ నవచారకులు మన్నారు కుల్లాయు, నగితేనిని నాలుజంటయు లచట్టు ।
హాసపొందు నాడపే మద్భ్రత్యమలుసీలఁదిగువు శ్రీనివాస దేశికులు వచ్చిరి.
వా. ఈచందంబున వచ్చిన యాచార్యులు తమను వందనంబాచరించిన యాచం
దనగంధముగం జూచి యాతని యిట్లు చెప్పెను

ఆచార్యులు చదివే పద్యం

సీ. ఎప్పుడు వచ్చినా యదుకులాగ్రణి నవచ్చి పాదముల్ సేవించి భక్తిమీరఁ
గనంబ యొలఁగుదు గిర్ది ముమ్ము సుంది మమ్ముఁ బూజించుచు నెమ్మిరాజ
నేము వచ్చిన రాఁగ నెంతోయుఁ జేసునే నదుగుగా రాఁతి హృదయము మీను
చెంతఁ గొల్పించిన సంతోషమునందుఁ బలుకనుమున్నది భావమేమి
మన్నారుకుప్రియము సాహసము లన, మనసుప్రస్నంబు లెవ్వి దుసాహితీల వె
సనమునో ఎల నున్నది యది మదేమి, తెలియఁ గాఁ బల్కు నిప్పు యోచెలువులారా
వా. అని యింతవచ్చిన శ్రీనివాస తాతయాచార్యులతో నా మదనకద లేమను
మన్నారు

ముఖారి - ఆది - దరువు

ఏ కాంతతోనా కాని యేకాంత మొకటి, నాకాంతునకుఁ దెల్పెనింపుఁడగుఁజూపి.
వా. అనిన విని సినసాలనానుండె గురురాయ ప్రభుద్యంపు విశేషయుండగు
తిరుమల ఘనిమును సుప్రసిద్ధము గృహించిన నామహోన్నత భావుం డను
విదయనాయుఁడాచార్యాయుండు శుభకరం బెనగునటి వినమ్రనంబునఁ గలంక
నీకు తెలియఁ జెంది మంత్రముంతము చెంచంబున నానందంబు గంపలించ
నాతిమాలంబి వందనములకి వందనం బాచరించి యేమియు మంపలించ లేక
యున్న చందంబుఁ జూచి ధీరాలుని మెఱమ నాచార్య లేమను మన్నారు.
వా. ఆచార్యులు చదివే ద్విపద.

మన్నారుదాస నీమనసు నేఁ గంటి, విన్నఁదనం బింక విడువుము నీవు
కలికిపై వలచిన కారణం బేమి, తెలిపెద విను తేటతెల్లమిగాను
ద్వాపరయుగమున వచ్చిచంద్రుండు, గోపాలుచెంతకుఁ గుతుకంబుమీఱ
రవిశశినేత్ర శ్రీరమణీకళత్ర, వివరింతు వినుము నావిన్నపం బొకటి
తరణికుమారియై తగు కళిందజను, బరిణయం బైన యప్పుగిదిని నాదు
చిన్నికొమార్తను చేకొని రెండు, కన్నులు సరిగాన కనుఁగొనవయ్య
అన విని గోపాలుఁ డాచంద్రుఁ జూచి, నెనరున నిట్లనె నీదుచెల్లెలిని
వేడుకతో మేము పెండ్లాడ మేన, గోడలయ్యెను నీదుకూఁతురు మాకుఁ
గలియుగంబున యశోగరిమచే ధరణిఁ, బొలుపొంద రఘునాథభూనాథమణికి
విజయరాఘవుఁడన విఖ్యాతిగాంచి, ప్రజలెల్లఁ గొనియాడఁ బ్రభవింతు నపుడు
తనరెడు దక్షిణద్వారకాస్థలిని, జనియింపుదువు రాజచంద్రుండ వనఁగ
నపుడు నీకన్నియ నమరఁ బెండ్లాడి, యపరిమితశ్రీల నలరింతు ననియెఁ
గావున విజయరాఘవ వత్స నీవె, భావింపగాను గోపాలదేవుఁడవు
చంద్రుండె యారాజచంద్రుండుగాన, సాంద్రమోదమున నాజననాథనుతను
అతివలమేల్బంతి యనఁదగుకాంతి, మతిఁ బెండ్లి సేసెద మనుజేంద్ర నీకు
సరగున నారాజచంద్రునకేము, నిగుపమంబుగఁ దెల్పి నీగుణావళులు
తనయపెండ్లికి ముహూర్తమునిశ్చయించి, మనసురంజిల నిదె మంలివచ్చెదము.

వా. అని పలికి యయ్యాచార్యవర్యుండు విజయరాఘవమహీకాంతుని యంతరంగంబునకు సంతసం బొనరించి బంగారు టనముల రంగారు వింతవగపనుల దంతపుపల్లకి యెక్కి చెంతలను శ్రీవైష్ణవశ్రేణులు గొలువ నగ్గలం బగుహెగ్గాళెలు దిగ్గగనంబులు నిండ ముందుగా మ్రోయ సువర్ణదండరంజితంబు లగు వింజామరంబులు వీవ నిస్తంద్రచంద్రమండలరాజమానంబు లగువాజపేయచ్ఛత్రశతంబులు వరుసగా నిరుగడల ధరింప సురభిఘృతధారాపూరితంబులైన దీపికానికరంబులు పరిచారకప్రకరంబులు కరంబులం బూని క్రందుకొని సందడిగ నడవ మాపాలవెలయు గోపాలుం డీమహామహుండె యని యాబాలగోపాలంబును నందంద వందనంబులుసేయ నానందింపుచు సకలవైభవసాంద్రుం డగు రాజచంద్రునివాజాగంబునకు వచ్చునవసరంబున రాజచంద్రుం డెదురుకొనవచ్చె నంట యెటువలెను.

సారంగ రాగము-అటతాళము.

రాజాధిరాజులు తమణతోఁ గొల్వంగ, రాజచంద్రుఁడు వచ్చె రాజసంబునను ।

వా. ఈరీతి నెదురుకొన్న యారాజచంద్రుండు హృష్టాంతరంగుండై సాష్టాంగ దండప్రణామంబు గావించి యర్ఘ్యపాద్యాదుల బహూకరించి యంతఃపురంబుఁ బ్రవేశింపఁ జేయించె నట యెటువలెను - - - - - -

వా. తదనంతరంబు ముదం బంకురింపఁ జెలువుమీఱుఁ గులకాంతలుఁ దాను బహువిధోపచారంబు లాచరించి కాంతిమతిచేత మ్రొక్కించిన నక్కన్యారత్నంబును గాంచి యాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులు చదివెడి పద్యము.

క. విజయమునఁ గరుణచేతను, విజయుని రాఘవునిఁ బోలు వీరవరు నీన్
రజముఖి వివాహమయ్యెదు, సుజనులు గొనియాడునట్టి శుభములుగలుగున్

వా. అని దీవించిన యాదేవతావైభవుం డగు నాచార్యవర్యునిఁజూచి రాజచంద్రుం డేమనుచున్నాఁడు.

రాజచంద్రుఁడు చదివేపద్యము.

క. దేవర యిటు విజయించిన, భావం బిదియేమి తెలియఁ బలుకఁగవలయున్
సేవకుఁడఁ గాన నిప్పుడ, కావించెదఁ గోరినట్టి కార్యము లెల్లన్.

వా. అనిపలికిన రాజచంద్రునితో నాచార్యు లే మనుచున్నారు.

ద - శంకరాభరణము-ఆదితాళము.

వినుము రాజచంద్ర మావిజయరాఘవుండునీ, తనయను బెండ్లాడఁ దలఁచినాఁ డిపుడు ॥ ౧ ॥

ఈపెండ్లి చేకూర్ప నేము వచ్చితిమి, రేపు ముహూర్తమ్ము నీపుత్రినిమ్ము ॥ ౨ ॥

వా. అని పలికి యామన్నారుదాసుగుణము లే మని వర్ణింపుచున్నారు.

ఆచార్యులు చదివే ద్విపద. [దు

వినురాజయతఁడుమాప్రియ శిష్యుఁడగుచుఁ, దనరును మన్నారుదాసాహ్వయుం
చిన చెవ్వయాహ్వయక్షితిగోప్తనప్త, ఘనుఁడచ్యుతక్ష్మాకాంతు పౌత్రుండు
రఘునాథమేదినీరమణుపుత్రుండు, మఘవసమానుండు మహితవైభవుఁడు
సాహితీభోజుండు సంగీతవేది, బాహువిక్రమశాలి భాసురశైలి
చాతుర్యధుర్యుండు సర్వార్థదర్శి, జాతివార్తలమేటి సద్గుణపేటి
స్వపరజనత్రాత సంపద్విధాత, విపులకీర్తివిహారి విమతవిదారి
తనరుషోడశమహాదానదీక్షితుఁడు, అనిశంబు లక్షవిప్రాన్నప్రదాత
మనసిజాకారుండు మానధనుండు, వినయాన్వితుఁడు కవిజనపోషకుండు
నీతిక మనురాజు నేర్పరి మిగుల, దాతలరాయుండు దాక్షిణ్యశాలి
మాటలమంచి ధర్మప్రవర్తకుఁడు, నాటకపరితోషి నతజనపోషి
ఆజానుబాహుండు నచలధైర్యుండు, రాజరాజనిభుండు రాజప్రభుండు

చూడఁ గల్గినవాఁడు చుట్టాలసురభి, యాడితప్పనివాఁడు నాశ్రితావనుఁడు
రసికుండు నెఱజాణ ప్రాబంధికుండు, నౌనవరియుత్సాహి యుచితజ్ఞుఁ డరయ
రామాయణాదిపురాణపారీణుఁ, డామోదసంధాయి యఖిలాతిశాయి
శ్రీరాజగోపాలసేవాపరుండు, వీరాధివీరుండు విజయరాఘవుఁడు
అతని గుణంబుల నభినుతింపఁగను, జతురాస్యునకు నైన శక్యమే జగతి
అటువంటి మేటి నీయల్లుఁ డైనపుడె, యిటువంటి భాగ్యంబు నెవరికిఁగలదు.
వా. అని మఱియు నే మనుచున్నారు.

ద - మధ్యమావతి - జంపెతాళము.

ఈపూర్వవృత్తాంత మీవు దెలియుదువె, యోపార్థివచంద్ర యుచిత
మీతలంపు ॥ ౧ ॥

కులమును శీలంబు గుణము రూపముఁ జూడ, కళావతిసుతునకు నీ కన్ని
య కమరు ॥ ౨ ॥

ఏమాన తిచ్చినది యితవుగా మదినెంచి, ప్రేమ నీకూఁతురికిఁ బెం
డ్లొనగూర్పు ॥ ౩ ॥

వా. అనిన విని రాజచంద్రుఁ డే మనుచున్నాఁడు.

దరువు - ఘంటారవము - ఆదితాళము.

పదివేలసతులలోఁ బరఁగినవాని, హృదయము నాతనయపైని నెన
యంగాఁ జేర్చునా.

ముఖారిరాగము - అటతాళము.

ఎలమి సవతులలోన నీచిన్నపడుచు, చెలువునిమనసురా సేవచేయనేర్చునా.

కేదారరాగము - అటతాళము.

కలనైనమీమాట కాదన వశమా, తెలుపందగినవిధము తెలిపితిఁగాని.
వా. అనిన విని శ్రీనివాసతాతయాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులు చదివే పద్యము.

సీ. విజయరాఘవమహీవిభునిగుణంబులు వినుతింప నలవియే విభువతంస
కామినులెందఱు గలిగిన నందఱి సమముగా నేలెడు స్వామి యతఁడు
పసిబిడ్డ యైనను భావంబు రంజిల్ల దిద్దుకొనేర్చిన ధీరుఁ డతఁడు
చనవిచ్చి నడపెనా శాశ్వతంబుగ నిల్పు నితరరాజులసాటి యెంచనేల
ప్రేమతోడుత నేఁబూని పెండ్లిసేయ, సవతులందఱు నీపుత్రిసాటియెవ్వ
రింకనాలోచనలుమాని యిపుడునుతను, విజయరాఘవునకునిమ్ము వేడ్క మీఱ.
వా. అనిన విని రమణీయగుణసాంద్రుం డగురాజచంద్రుం డాచార్యవర్యునితో
నే మనుచున్నాఁడు.

రాజచంద్రుండు చదివేద్విపద.

ఓ నయ్య మీరిటు లానతీయంగ, నే నుత్తరం బీయ నెంతటివాఁడ
స్వామివారు తనకు సకలభాగ్యములు, వేమాఱు చేకూర్చు వేల్పువుఁగాన
నాముద్దుపట్టిని నరపతు లెంచఁ, బ్రేమ మన్నరుదాసవిభునకు నిత్తుఁ
బొంతనంబులు చూచి పుత్రికామణికిఁ, గాంతిమతికిని లగ్నము నిశ్చయించి
పెరిమమీఱఁగ మీరె పెండ్లిపెద్దలయి,యిరవొందఁ బెండ్లిసేయింపఁగావలయు

వా.అని పల్కిన రాజచంద్రునితో నాచార్యశిఖామణి యేమనుచున్నాఁడు.

ఆచార్యులు చదివే పద్యము.

గీ. మన్ననారు రథోత్సవమహిమ తేపి, వేడ్కఁగావించి యెంతయు విభవమలర
వినుము నిశ్చయతాంబూల మొసరఁజేయ, నీదునగరికి వత్తుము నిక్కముగను.

వా.అని యానతిచ్చిన యాచార్యచంద్రునకు రాజచంద్రుం డమూల్యంబు లగు కనకాంబరమాల్యంబులు ననర్ఘ్యంబులగు మణిభూషణంబులు సారఘనసారతాంబూలంబులు నమర్పించినఁ గైకొని యమ్మహామహాంధు నిండువేడుకతోడ సుముఖుండై సముఖంబునకు మరలి వచ్చి వన్నెమీఱ మన్నారుదాసునితో నేమనుచున్నారు.

కేదారగౌళ - ఆదితాళము - ద.

ఫలియించె నీకోర్కి చెలువమన్ననికృప । నెలమిపురోహితుల నిటకు రప్పింపు.

వా.అనిన విని మనుజేశ్వరుండు శ్రీరాజగోపాలరథోత్సనంబు శేఖరించి యనంతరంబు హితులైనపురోహితులరప్పింప నచ్చటికి వారువచ్చిరఁట యెటువలెను.

ద - రేవగుప్తి - ఆదితాళము.

పట్టుకుల్లాయలుపెట్టి పంచాంగములు చేతఁ । బట్టి పురోహితులు వచ్చిరా వేళ.

వా. ఇవ్విధంబున వచ్చిన పురోహితులం జూచి యాచార్యు లేమనుచున్నారు.

ఆచార్యులమాట—రారయాపురోహితులార! మీరు యీనగిరికి నూరుతరాల నుంచి తగువారైనవారుగనుక ముహూర్తం గలవారు, అటుగనుక కనకాంబరమున్ను ముడుంగరాలలొట్టుకూడా వగరిముత్తైదువులచేత పండు పసపు బంగారు టెంకాయలు పూలు ఎక్కలాకులు మొదలైనశోభనద్రవ్యాలు బట్టించుకొని మేళతాళాలతో గూడా ఆరాజచంద్ర మహారాజగారినగరికి పోయి వధూవరుల పేరింట సంతోషముగా పొంతనంబులు జూచి రేవుచంద్రతారాబలాలు గలిగిన శుభదినంబు గనక రాత్రి యిరవై అయిదవఘడియను సింహలగ్నమందు వివాహముహూర్త మని తెలియంబలికి నిశ్చయతాంబూలం సేయించి రారయా.

వా. అనిన విని పురోహితులు కల్యాణఘటనప్రవీణులై సకలశోభనవైభవ ప్రచారంబు లాచరించి మగుడ వచ్చి యాచార్యపట్టభద్రునితో విన్నవింప నాచార్యు లేమని యానతిచ్చేరు.

ఆచార్యులమాట.—రారయా పురోహితులార మీరాక శుభాకరంబయ్యెగనక సంతోషమాయను. ముందర నాంద్యాహ్వానాది శుభాచారంబు లాచరింపరయా.

వా. అనిన విని హితులైన పురోహితులు ధీచాతుర్యంబు మెఱయ నాచార్యానుమతులై డెందంబున నానందంబు గందళింప నాందీదేవతాహ్వానంబు గావించి హృద్యతరవాద్యఘోషంబులు మేదురంబుగా నామేదినీవిభుని సాదరంబుగా వాటంబైన పెండ్లిపీఁటయందుంచి ఫలతాంబూలంబుల వడిగ నొడినింప సత్తఱి ముత్తైదువలు వచ్చిరఁట యెటువలెను.

ద. అచ్యుత విజయరాఘవాధిపు పెండ్లికి, ముచ్చటలాడుచు ముత్తైదువలువచ్చిరి.

వా. ఈసరణి వచ్చినసువాసినులు సేసలువెట్టికొట్నంబులువెట్టిరఁటయెటువలెను.

ద. సువ్విమన్నారుదాససువ్విరమ్యహర్మ్యవాస, సువ్విసుచిరముఖవిలాససువ్విసువ్వి
సువ్విచోళభూమిపాలసువ్విఘుజనవినుతశీల, సువ్వియువతిపాంచాలసువ్విసువ్వి
సువ్వి మన్మథాకార సువ్విసుకవిమందార, సువ్వి సార సుగుణహార సువ్వి సువ్వి.

వా. అంతట నంతఃపురకాంతలు మెచ్చుగా నచ్యుతవిజయరాఘవధరాపురందరునకు రంగుమీఱ మంగళస్నానంబు సేయింప నామహామహుండు వివాహసమయ సముచిత శృంగారంబు నుప్పొంగుచుఁ బూనెనఁట యెటువలెను.

కవివచనము ద్విపద.

మన్నారుదాసుండు మగువ లందిచ్చు, సన్నజాజి విరుల సరములు చుట్టి
సరులైన రతనాల జంటచే మెఱయు, బురుసారుమాల్గట్టి పొంకంబు మీఱ
నొప్పైన సిగమీఁద హొయలు గన్పట్ట, గొప్పముత్తియములకుచ్చు గీలించి
మంజాదులను మించు మగఱాలచేత, రంజిల్లునట్టి తురాయి ధరించెఁ
జెలువైన చెక్కులజిగి దులకింపఁ, బొలుపొందు ముత్యాలమురువులు పూని
సతులితలీలఁ గట్టాణిముత్తెములు, జతలు గూర్చిన పెద్దచౌకట్లు పెట్టి
గరిమఁ గెంపులదామకంబులకంట, సరములు గళమున సవరించి చెక్క
ఖుసుసాహిజాదుపైఁ బొలుచుముత్యాల, సెఱజంట యఱచట్టు సీటుగాఁ దొడిగి
తులకించు సీరాజి దుప్పటి గట్టి, సలనొప్పు వజ్రాలసంకియుఁ దాల్చెఁ
గర మొప్పు నక్షత్రకంఠమాలికయు, సరిలేని జాతిపచ్చల చిల్కతాళి
మెఱుఁగైన కెంపుల మేల్పతకములు, నొఱపైన వజ్రాల యుత్తరిగెలును

బంచరత్నమ్ముల బాహువురులును, మించుమానికముల మెఱయుతాయెతులు కెంపులపచ్చలఁ దగుకడియములు, జీవరత్నంబుల చేసరంబులును [ములు వెలయువజ్రాల హంవీరతాయతులు, పాలుపొందఁ జాటుకు కెంపులయుంగర వెలకొను బిరుదుపెండెము మొదల్గాఁగఁ, గలుగుసొమ్ములుమేనఁ గైసేసెనపుడు.

వా. ఇవ్విధంబున సింగారించుక దేశికాగ్రణి యాశీర్వదించి యొసంగు బాసికంబు వాసిగా ధరించి దిగంతరనిరంతరిత భేరీమృదంగపటహ పణవమురవఢక్కాహుడుక్కాదివాద్యవిశేష ఘోషంబులు పుండరీకభవాండ భాండంబులునిండ నిశ్శ్రేణికాశ్రేణికల దేదీప్యమానంబు లగు దీపికావితానంబులును సాంద్రతరజ్యోతు లగుచంద్రజ్యోతులు బాణవిద్యలు రాణింప నొప్పుగల పూలచప్పరంబుక్రింద విజయరాఘవపట్టభద్రుండు భద్రగజంబు నెక్కి వచ్చెనఁట యెటువలెను.

ముఖారిరాగము - ఆదితాళము - దరువు.

గజరాజంబు నెక్కి ఘనవైభవంబుమీఱ, విజయరాఘవేంద్రుండువీథిలోవచ్చె.

వా. ఈరీతి ధారుణీవరిణి యూరేఁగి వచ్చు సమయంబున రాజద్గుణసాంద్రుం డగురాజచంద్రుండు తనయనుంగుతనయ యైన కాంతిమతికిఁ బెండ్లికూఁతురు సింగారంబు చేయించెనఁట యెటువలెను.

మంజరి. అంగనలావేళ నలకాంతిమతికి, మంగళస్నానంబు మనుతఁ జేయించి ఉవిదకుఁ బావట పాతులుగాఁదీర్చి, కోమలికిని బెండ్లికొప్పమరించి బంగారుపూవులపావడమీఁద, రమణికిఁ గనకాంబరంబుఁ గట్టించి రామకు ముత్యాల ఱవికయుఁ దొడిగి, కాంత నెన్నుదుటిపైఁ గస్తూరి దిద్ది కలకంఠికన్నులఁగాటుక దీర్చి, పాలఁతిచెక్కున దృష్టిబొట్టును బెట్టి జవ్వని వీనుల జవ్వాదియుంచి, కొమ్మనెమ్మేనఁ గుంకుమగంద మలఁది సారిది పాపటబొట్టు సూర్యచంద్రులును,మురువులు బవిరెలు ముత్యాలకుచ్చు కొప్పుబిళ్ల తురాయి గొప్పముక్కఱయుఁ, బంజాలకమ్మలు బన్నసరాలు కంటసరుల్ ముద్దుకంటె తాళియును, నొంటపైన కుతికంటు నుత్తరిగెలును దండలు తాయితల్ తళుకుగాజులును, చేకట్లు కడియముల్ చేసరంబులును పంచరత్నంబుల బటువుంగరములు, గంటలమొలనూలు గౌళసరములు మురువైన యొడ్డాణమును వందియలును, నాదిగాఁగల్గిన యాభరణములు కాంతిమతికిని శృంగారించిరపుడు.

వా. ఈలాగున బాలఁగంటికి లోలవిలోచనలు కైసేసి కళ్యాణమేదురం ైన కళ్యాణవేదికకుఁ దోడి తెచ్చిరఁట యెటువలెను.

ద. చెంతఁ గాంతలు నొల్వ సిగ్గు పులకింపఁ గాఁ, గాంతిమతివచ్చెఁ గల్యాణవేదికకు

వా. అత్తఱి నత్యాదరంబున ముత్యాలసేసలు చల్లుచు భాసురగుణసాంద్రుండగు రాజచంద్రుండు విజయరాఘవమహీంద్రు నెదురుకొనెనంట యొటువలెను.

ద. ఎదురుసేసలు చల్లుచు నెలమి విజయరాఘవుని
ముదమునఁ దోడితెచ్చి ముదితలోఁగూడ
సదయుఁడై యలరాజచంద్ర భూపాలుండు
ఉదిరి పెండ్లిపీఁటపై నుంచె వేడుకను.

వా. ఈవిధంబున నావధూవరుల భద్రప్రదం బగుకాంచనభద్రపీఠంబున నుంచినయనంతరంబ హితమతులైన పురోహితులు వివాహసంకల్పంబు నడపించిరంట యొటువలెను.

సంకల్పము. శుభే శోభనే ముహూర్తే అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమానే వ్యవహారే చాంద్రమానే శుభకృన్నామసంవత్సరే ఉత్తరాయణే వసంతర్తౌ చైత్రమాసే శుక్లపక్షే అద్యపంచమ్యాం శుభతిథౌ గురువాసర యుక్తాయాం శుభనక్షత్ర శుభయోగ శుభకరణ యుక్తాయాం అస్యాం శ్రీరఘునాథభూపాల కుమారస్య అచ్యుత విజయరాఘవ భూపాలస్య ఉద్వాహాఖ్యం కర్మకరిష్యమాణ తదాదౌ పృథక్షేమం శుభ్యర్థమభ్యుదయార్థంచ మహాజనైస్సహ పుణ్యాహవాచనం కరిష్యే.
తదేవలగ్నం సుదినంతదేవ తారాబలం చంద్రబలం తదేవ
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి.
సుముహూర్తో స్త్విత్యనుగృహ్ణంతు సుముహూర్తమస్తు సుప్రతిష్ఠితమస్తు.

వా. అని యీవిధాన దేవతాహ్వాన నాం ద్యగ్నిముఖ స్నాతకవ్రత పునః పుణ్యాహవాచన అంకురార్పణ కన్యావరణ మంగళాష్టక నవవస్త్రధారణ మంగసూత్రధారణ వివాహ ప్రధానహోమాది శుభకర్మంబు లాచరింపఁజేయించుసమయంబునఁ బురోహితుల కొకరికొకరికి సంవాదంబు నడచెనఁట యొటువలెను.

పురోహితుల మాటలు.

కొండుభట్లమాట—అవునోయి యల్లుసోమయాదులు నాగుతరాలనుంచి యీయింటికి తగులైన పురోహితుండ నే నుండంగా నీవెవ్వండి కొడకవు నా స్వాతంత్ర్యం కొంగుముడిరూక తీసుకపొయ్యేటట్టుగా. ౧

యల్లుసోమయాదులమాట—యేమోయి కొండుభట్లు మాతాతకు చవ్వప్పనాయనివారు పాంకెన సంభావన కట్టడ చేసివుండంగా నీవెవ్వండవు అపహరించుకపొయ్యేటట్టుగా మాయన్న కొడకవా. ౨

వోళ్ళభట్లమాట — అవురా నరసంభట్టిగా నగరింటి సహస్రనామపూజకు సువర్ణపుష్పాలు గలవే అవన్నీ అపహరించి బదులుగా మొలామును చేసిన పూలు తెచ్చి వేస్తివే యిది నగరివారు వింటె అట్లాగే శేయించరా యిది యెంత లేదని కనిపించుకాకవుంటే నీవాడనా మరి. 3

నరసంభట్లమాట—వోరి వోళ్ళభట్టిగా నగరింటి దానధర్మాలల్లా తివావ్యర్థం మమావ్యర్థం అంచున్ను యిరుజీవి యెరుంగకుండా అంతా అంటించుకొని కాదనిపించుక పోయినవార్ని వినవా వెనకటికి, నీకైనా బుద్ధికలిగి వుండరా. ౪

మధ్యస్థం మరొక పురోహితుని మాట—వోయి వుండరోయి యిషుబడి అషుబడి యిటువంటిమాటలు నగరబడినాయనా అందరికి బహుశ్రేయన్ను వచ్చీనే। నగర వచ్చిన ఆదాయమల్లా సరిగా పంచుక తీసుకుందామోయి మనలో మనమేనా కొట్లాట। యింతట చాలించరోయి ౫.

వా. ఆసమయంబున ముత్తైదువలు జాత్యనుగుణముగా మాట లాడిరట యెటు నలెను.

రంగావోఝుల తిమ్మక్క మాట—యేమో ప్రోలుభట్ల యెల్లమ్మ నగరింటి పెండ్లి నాడయినా వొకవక్కబ్రద్ద వేసుకొని నములరా దమవో ౧.

యెల్లమ్మమాట—అవునమ్మే రంగావోఝులతిమ్మక్క, నాకు వక్కబ్రద్దా వొకటి కొదవా చాలుదాలు నిన్నమూవారు నుక్కారారం సంతలో పిండికూరకం చున్ను గానుగబిండి దెచ్చిరి పెండ్లిపందిట్లో నోరు మెదలించవలెనంచున్ను యింత దెచ్చుక తించునా నింతే ౨.

తిమ్మక్క మాట—ఔ పొరుగింటి తిమ్మావధానిపెండ్లాం వీరమ్మ పాటలు బాడుచున్నది. అంటుకొని నీవున్ను పాడ్రాదమవో 3.

యెల్లమ్మమాట—యిదేందో నీవు నాగవసానివై పెద్దతనం చేసుక వుండేదాన వున్ను కడమవారు పాటలు బాడే వారున్నా ర.

తిమ్మక్కమాట—వోకమ్మా మాయింటి ఆయన యెందుకో యెవషో యేవేళా రమ్మంచున్నారు. నాకు పాటలు బాడేటందుకున్ను ప్రొద్దు వున్నదమ్మే, మాపుట్నింటిలో వుండేప్పుడు కొండవీటి సర్వమచేత పదినుడుగులు నేర్చుకొంటి పాడుదునో అంటే శిగ్గవుచున్నది, యిక్కడంతా మొగవారే వున్నారు. నీవు ధవళమెత్తు నేనుంగూడా పాడేగాని ౫.

వా. అనిన విని ధవళంబు పాడిరట యెటులనెను.

ధవళం—జయజయ తంజపురవాసా, జయజయ మంజుళహాస

జయజయ మదనవిలాస, జయజయ మన్నారుదాస ౹ ౧ ౹

జయజయ సుజనవిధేయ, జయజయ సమరగాంగేయ

జయజయ దానరాధేయ, జయజయ దక్షిణరాయ ॥ ౨ ॥
జయజయ రఘునాథసంభవ, జయజయ విక్రమభార్గవ
జయజయ విజయవైభవ, జయజయ విజయరాఘవ ॥ 3 ॥

వా. తదనంతరంబ శోభనంబులు పాడిరంట యెటువలెను.

శోభనము—చోళాధినాథునకు శుభకీర్తిసనాథునకు
బాలార్కతేజునకు భామామనోజునకు ॥ ౧ ॥
కనకాచలధీరునకు కవిజనమందారునకు
మనసిజవిలాసునకు మన్నారుదాసునకు ॥ ౨ ॥
భుజవిక్రమసాంద్రునకు భోగదేవేంద్రునకు
విజయబలోపేంద్రునకు విజయరాఘవేంద్రునకు ॥ 3 ॥

వా. ఇవ్విధంబున సభ్యోత్తములకు గురుగౌరవంబు మెఱయు కులగురుండును, వాచాలకులైన యాచార్యపురుషులును బ్రహ్మవిద్వరిష్ఠులైన యాజ్ఞికులును తంత్రవిధాననిపుణులైన మంత్రిప్రవీణులును మోదసంబంధులైన సర్వబంధువులును ననన్యసామాన్యులైన మన్నారాజన్యులును అసమాన శూరులైన హాసమువారును నత్యాదరంబున ముత్యాలు సేసలిడ సర్వజ్ఞులైన విద్వజ్జనులును, చాతురి మీఱ హేతువాదంబులు సేయ సభానీకకనభరులైన కవివర్యులు హృద్యానవద్యకవిత్వంబులు ప్రసంగింప గాయకగాయనీజనులు వీనులవిందుగా గానంపుసొంపు గురియింప నటవిటవిదూషకవందిమాగధ వైతాళికబృందంబు బృందంబుగా నభినందింప రంగారు సంగీతమేళంబు సేయ దుందుభిధ్వనులచే ప్రతిధ్వనులు మెఱయ సువాసినీజనులాశీర్వదించి యభిరతిచే నారతులిచ్చుసమయంబున హితులైన పురోహితులు వివాహశేషహోమంబులు శేఖరించు వేళ కులక్రమాగత శుభాచారానుకూలంబుగా బాలునకు లాలిగా బాలలు జోలలు పాడిరంట యెటువలెను.

జోజోజో రాజగోపాల, జోజోజో జనశిశుపాల, జోజోజో గురుశిశుపాల జోజోజో ....మాపాల ॥ ౧ ॥

జోజోజో బాణాసురారి, జోజోజో చాణూరవైరి, జోజోజో వేణుగానానుకారి, జోజోజో శోణపద్మావిహారి ॥ ౨ ॥

జోజోజో గోపికాజార, జోజోజో నవనీతచోర, జోజోజో జగదాధార, జోజోజో నందకుమార ॥ 3 ॥

జోజోజో రమణీయశీల, జోజోజో సత్యభామావిలోల, జోజోజో యమునపవనలీల, జోజోజో యదువంశబాల ॥ ౪ ॥

జోజోజో మహితానుభావ, జోజోజో యతులప్రభావ, జోజోజో సత్త్వగుణస్వభావ, జోజోజో మన్నారుదేవ ॥ ౫ ॥

వా. తదనంతరంబ ముదం బంకురింప నామదనమోహనాకారుండగు మన్నారుదాసధీరుండు, ఆనగర దొరలతో విందారగింప గారవంబున నారాజచంద్రమహేంద్రుండు చోళభూతలనేత యైనజామాతకుఁ దనయనుంగుఁగూఁతునకు నిస్తులవస్తువాహనాభరణంబు లరణంబుగా నిచ్చెనఁట యెటువలెను.

కవివచనము.

సీ. రాజచంద్రవిభుండు రతనాలకడియముల్ కడునించు ముత్తేల కంటసరులు
ఘనమైనచౌకట్లు కంఠమాలికయును వెలయెచ్చు చుఱుకు కెంపులతురాయి
పలకవజ్రంబులు బాగైనపదకంబు చెలువైన పచ్చలచిలుకతాళి
పగడంపు పిడివంకి బల్వైరివజ్రము స్వైరు గల్గినయట్టి పిడికత్తి
ప్రబలు సైరావతము మించు భద్రకరులు, నఖిలలక్షణయుతజవనాశ్వములును
హేమగిరి నైనఁ దృణముగా నిచ్చునట్టి, యల్లునకునిచ్చె నప్పుడు హర్షమునను.

సీ. వెలలేని తొడవులు వింతలౌ కోకలు ఆవికలు పానసల్ రంగుమీఱు
రతనాలమంచముల్ రాణించు పఱుపులు చెలువైన యొరగులు తలగడలును
బాగుమీఱినయట్టి బంగారుబొమ్మలు పంచవన్నెచిలుకపంజరములు
కస్తూరివీణెలు గంధంపుమ్రాఁకులు జవ్వాజిపిల్లులు జాలివీఁటఁ
జెలుల దాదుల నుఱియుదాసీజనంబుఁ, బరఁగఁగా నిచ్చెఁ దనముద్దుపట్టికపుడు
ఘనతిచేఁ బదిలక్షలగ్రామములును, బసపునకు.... నెంతియుఁ బ్రాభవమున.

వా. ఆరీతి నారాజచంద్రక్షితిపతి ప్రతిలేని శతక్రతు శ్రీనివాసతాతయాచార్యులవారి సమారాధనంబుల బహూకరించి భావంబు చెలంగ విద్వత్సంభావనలు సేయుసమయంబున నగ్రసంభావనకు విద్వత్కవులకుఁ బరస్పర సంవాదంబు నడచెనఁట యెటువలెను.

మల్లుభట్లమాట–యేమిరా కృష్ణంభట్టిగ, అగ్రస్థానానికి నే యోగ్యుండనై వుండంగా నాముందర యెటువలె గూర్చుందువురా వజ్రశుంఠవు. ౧

కృష్ణంభట్లమాట--అదేమిరా మల్లుభట్టిగ కామదేవుండు వచ్చినప్పుడు "సంఖ్యే సంఖ్యే శంఖభంగప్రసంగః" అనిపించి సంకులు పెంకులు జేశినవాండను నేనుండంగా నీకు అగ్రసంభావన వలదా మరి. ౨

వల్లకిచెరి యల్లంభట్లమాట–అదేమిరా తిప్పాభట్టిగా మరస్తివా నేరెల్లయజ్ఞాన ధానిని వర్ణక్రమములో తప్పుబట్టి ప్రాతిశాఖ్యలక్షణం తప్పెనని చెంపగొట్టితిమే। అటువంటి యోగ్యుండు నీదృష్టికి చాలకపోయెనా। యిదిగోరా

అగ్రసంభావనకు పాత్రము। యిదిగో ముడివేస్తిరా యెవనండినైనా యెత్తుమను చూతాముగాని. 3

తిప్పాభట్లమాట — వారి పల్లకిచెరి యల్లంభట్టిగ పెదనాయనవారి సముఖాన మీమాంసయందు ప్రసంగం వచ్చినప్పుడు అరుణాధికరణానకు పూర్వపక్ష సిద్ధాంతాలు యెరుంగలేక పోతివే ప్రపంచమిథ్యాత్వం ఖండించినపుడు యీనాన్రెండు బోయరా యిప్పు డేమాయ శబ్దతర్కమీమాంసాలయందు ప్రసంగం శేయుదాములా నీగుట్టు బయలు శేశేను. ర

వా.అని సంవాదము చేయువిద్వత్కవిరాజులకుఁ జోకల్లు సరిపెణలుఁ గుంచె శాళ్లాంజులు పవిణమలహారులు మొదలైన బహుమానములు చేసి యథోచితంబుగాఁ బ్రధానమంత్రివళికర్తల నసువర్తించిన యనంతరంబు తనముద్దుపట్టి కేమని బుద్ధులు దెలుపుచున్నాఁడు.

రాజచంద్రుఁడు చదివే పద్యాలు.

క. అక్కా దగ్గఱ రమ్మని, యక్కునఁ జేర్చుకొని చాల హర్షము మదిలో
నెక్కొనఁగ శిరసు మూర్కొని, చక్కని తనపట్టిఁజూచి జనకుం డనియెన్

సీ. ప్రేమతో నినుఁ బిల్చి ప్రియుఁడాసంగక నీవె వివరించి మున్నుగా వేఁడకమ్మ
బహుమానముగఁ బిల్చి పతి నీకొసంగినఁ గొంచె మంచును నీవె కొసరకమ్మ
ననరుతో రమణుండు నినుఁ బిల్వఁ బంపిన నేయెడలను జాగు సేయకమ్మ
ప్రాణవల్లభుఁడు ని న్నావింపకయ మున్న బలిమిదగ్గఱఁ బోయి నిలువకుమ్మ
భర్తలాలించె నని హెచ్చి పలుకకమ్మ,మగనిమాటలకును మాఱుమలయకమ్మ
ప్రాణనాయకు మతమె చేపట్టవమ్మ, విభుఁడు దైవంబటంచు భావింపవమ్మ.

వా. అని యీవిధాన బోధించి ధన్యతరయైన కన్యకామణి నాచార్యశిఖామణి చే నొప్పగించెనఁట యెటువలెను.

ద. బిలాహరి. ఆచార్య నిను నమ్మి యాత్మజ నిచ్చితి,
నీచిన్నపడుచు గోల యేమియుఁ దెలియదు ॥ ౧ ॥
వేమాఱునీతోడ విన్నవించెదనయ్య,
ప్రేమతో నేలుమని ప్రియతనయునికిఁ దెలుపు ॥ ౨ ॥
ఏవుమీఱంగ పవతు లిందఱిలోన,
నాపట్టిఁ జేపట్టి నడపు మనవయ్య ॥ 3 ॥
బహుతపంబులు సేసి భామనుగంటిని,
మహిమతో నేలు మని మన్నారుదాసునకుఁ దెల్పు ॥ ర ॥

వా.ఆతీరున నాతంజాపురాధినాథునిచేఁ దనకూఁతురి నప్పగించె నఁట యెటువలెను.

ముఖారిరాగము - ఆది - దరువు.

విజయరాఘవేంద్రా నావిన్నపమువినవయ్య, ప్రజ లెంచ నేఁ జేయు భాగ్యంబుకతన॥
అల్లుండ వైతి వీవందఱుఁ గొనియాడ, నెల్లరాజులలోన నే ధన్యుండ నైతి ॥ ౨ ॥
మనుమ నేనాఁ కివమందెమేలముననఁ, గినులాక్షి చెల్లుబడిగా నుండు నెపుడు ॥ ౩ ॥
నేర్పు నేరము లెల్లనీ వె సైరింపుచు, నోర్పుతో నేలుకోవో యయ్య మాసుతను ॥ ౪ ॥

వా. అని తేజంబు మీఱ రాజచంద్రమహారాజు హెచ్చుగా నచ్యుతవిజయరాఘవసార్వభౌముని నుచితంబుగా నుపచరించి యావధూవరుల భావంబు రంజిల్ల రక్షాబ్ధనాయకా రాజగోపాలకుల సేవింపఁ జేయించి తంజాపురప్రవేశంబు చేయింప నాకాంతిమతీవిజయరాఘవేంద్రులు జోడుగూడి నటించిరంట యెటువలెను.

కళ్యా. కి - ఆది - ద.

కాంతిమతినిం గోడుగూడి ఘనుండు విజయరాఘవుండు, సంతసంబున నటియించె సభ వారుపొగడ.

వా. తనసంతోరంబ ముదం బంకురింప నంతియు సంతసంబునఁ గాంతిమతి తన చాతుర్యంబు పొదలఁ బద కేళిక వినుపించెనంట యెటువలెను.

ఘంటారవము - విజయభూషణము.

నలవునిలువ లేరా చెలువమన్నారుదాసధీర, అలరువిల్తుని బారి సైరింప॥ గ॥ పల్లవి.
ఏలుకోరా మ్రొక్కెరా, చాలదయదాసరా, సామి విజయరాఘవ ॥ ౨ ॥
దక్కితి నిపుడు నీకుఁ దమి దాఁపనేలరా, పుక్కిటి విడెమిచ్చి బుజ్జగింపుచు నన్ను, అక్కునఁ గదియించి యాదరింపుచుఁ బ్రేమఁ। జక్కని మన్నరుదాస ....నీవేళ ॥ ౩ ॥ ఏలుకోరా.

కవివచనము.

సీ. భాసిల్లు రాజగోపాలవిలాసంబునందు సువర్ణసింహాసనమున
నాకాంతిమతి మొదలైన ప్రియాంగనల్ గోరి యిర్వంకలఁ గొలువుసేయఁ
బొలుపొందఁ గొలువుండి పుత్రులు పౌత్రులు తామంతంపరై దండఁబనర
నలశ్రీనివాసతాతాచార్యవర్యుండు సరసప్రసంగముల్ సారె సేయ
సకలతారావృతుం డైనచంద్రుఁ డనఁగ, విశదనిజకీర్తిచంద్రికల్ దిశల వెలయ
విజయరాఘవమేదినీవిభువరుండు, చెలఁగుచున్నాఁడు శోభనశ్రీలు వెలయ.

భరతవాక్యము.

అని యివ్విధంబున రాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమాన సారసారస్వతధురీణయు విచిత్రతరపత్రికాశతలిఖిత వాచికార్థావగాహనప్రవీణయుఁ దత్ప్రతిపత్రికాశతస్వహస్తలేఖనప్రశస్తకీర్తియు శృంగారరసతరంగితపద

కవిత్వమహనీయమతిస్ఫూర్తియు, నతులితాష్టభాషాకవితాసర్వంకష మనీషా విశేషశారదయును రాజనీతివిద్యావిశారదయును విజయరాఘవమహీపాల విరచిత కనకాభిషేకయు విద్వత్కవిజనస్తవనీయవివేకయు మన్నారుదాసవిలాసోషాపరిణయమహాప్రబంధనిబంధనకృతలక్షణయు, మహనీయరామాయణభాగవతభారతకథాసంగ్రహణవిచక్షణయు, పసపులేటి వేంకటాద్రిబహుజన్మతపఃఫలంబును మంగమాంబాగర్భశుక్తిముక్తాఫలంబును రంగద్గుణకదంబయు నగురంగాజమ్మ రచియించిన మన్నారుదాసవిలాసంబను మహానాటకరాజంబునకుఁ గథానాయకుండును, దన ప్రాణనాయకుండు నైన యచ్యుతవిజయరాఘవనాయకు హేమాబ్జనాయికారాజగోపాల! - - - - సమృద్ధియు నైశ్వర్యాభివృద్ధియు సర్వశాత్రవనివృత్తియు సకలసామ్రాజ్యప్రాప్తియుఁ గలుగ లాలించిపాలింపు.

సంపూర్ణము.

పరిషత్కార్యాలయమున వెలకుదొరకు గ్రంథములు

1	విప్రనారాయణచరిత్రము—చదలువాడ మల్లయకవి రు	0	8	0
2	కవిజనాశ్రయము—వేములవాడ భీమకవి	0	10	0
3	చంపూరామాయణము—ఋగ్వేదికవి వేంకటాచలపతికవి	1	0	0
4	నీతిసీసపద్యశతకము—తాళ్లపాక పెదతిరుమలార్యుఁడు	0	2	0
5	జ్యోతిశ్శాస్త్రసారము—శ్రీమాన్ కపిస్థలం కృష్ణమాచార్యులుగారు బి ఏ. యల్. టి	0	8	0
6	జ్ఞానప్రసూనాంబికాశతకము—శిష్టు సర్వశాస్త్రికవి......	0	2	0
7	సర్వేశ్వరశతకము—యథావాక్కుల అన్నమయ్యగారు	0	8	0
8	యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము—జ. రామయ్య పంతులు గారు, బి ఏ, బి. ఎల్.	0	8	0
9	కావ్యాలంకారచూడామణి—విన్నకోట పెద్దయకవి	0	8	0
10	చంద్రభానుచరిత్రము—తరిగొప్పుల మల్లనకవి	1	0	0
11	అకారాద్యముద్రితగ్రంథసూచిక	0	8	0
12	ప్రాకృతభాషోత్పత్తి—శ్రీమాన్ మడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	0	12	0
13	శివతత్త్వసారము—మల్లికార్జున పండితారాధ్యులు	0	12	0
14	Defence of Literary Telugu జయంతి రామయ్య పంతులుగారు బి ఏ, బి. ఎల్.	0	8	0
15	శివరాత్రిమాహాత్మ్యము—శ్రీనాథమహాకవి	0	12	0
16	ఆంధ్రభాషావిభాగము—శ్రీమాన్ మడేపల్లి వేంకటరమణాచార్యులుగారు	0	8	0
17	ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రికకు చందా సం॥ కు	3	0	0
18	Drawidian Lexicography	0	4	0
19	ప్రాస్వరంగములు—క్రొత్తపల్లి సూర్యరావు	0	8	0
20	నారసింహపురాణము ఉత్తరభాగము—హరిభట్టు......	1	0	0
21	మన్నారుదాసవిలాసనాటకము—రంగాజమ్మ.	0	8	0

సుజనరంజనీ ముద్రాక్షరశాల, కాకినాడ.